Reg. M. No. 4479.

విడిపత్రిక 2 అణాలు.

చిత్త ప్రాణములు రక్షింపబడినవి.
"లివర్ వ్యాధిచే బాధపడుచున్న నా ముద్దుబిడ్డ ప్రాణములు "టిక్కిలి మందుల" వాడుటచే రక్షింపబడినవి"
రాకుమటి సత్యన్నారాయణ, (ఇంజనీరు)
డాక్టరు జగన్నాథశతపతి అండ్ సన్స్, నౌపడా.
బ్రాంచి:—గవర్నరుపేట, బెజవాడ. (అన్నిచోట్ల దొరకును)

ఆంధ్రపత్రిక

316363

Founder: K NAGESWARA ROW. WEEKLY EDITION

vol. 38. | ANDHRA PATRIKA MADRAS. SUNDAY. 14-10-45. పార్థివ సం॥ ఆశ్వయుజ శు॥ అష్టమి | No. 4

బి. వెంకటేశ్వర్రావు
మంచి నెయ్యి నెయ్యి దొరకును
పురశవాకం - ట్రిప్లికేన్ - మైలాపూరు.
Phone: 4002

విచారణకై నిరీక్షిస్తున్న ఘుంగురు ఆఫీసర్లు

భారతజాతీయసేనకు చెందినవారు

(ఆంధ్రపత్రిక విలేఖరి)

న్యూఢిల్లీ, అక్టోబరు 12: అనాదు మహాజనాన్ తెవ నివాణధరవంగా ఉపయోగించు కోవాలనే ఉద్దేశంతోనే ఢిల్లీలో "ట్రిబ్యూనల్"ను నిర్మించారు. విదేశీయులకు దుర్దంగా ఉపయోగపడాలనే ఉద్దేశం లేదు. సుభాష్ చంద్రబోస్ స్థాపించిన భారతజాతీయ సేనకు చెందిన ఆఫీసర్లు పైకులు ప్రస్తుతం ఈ కోటలో ఖైదీలుగా వున్నారు. త్రిపుర సార్వభౌముడిపై యుద్ధం సాగించడానికి ఉద్యుక్తులై వారనే నేరంమీద వీరందరినీ ప్రభుత్వం విచారించబోతున్నది. దాదాపు పందసంవత్సరాల క్రితం ఈ 'ట్రిబ్యూన్'లోనే ఇదేమాదిరి నేరానికి ఒక విచారణ జరిగింది. అప్పుడు పాదుషా వారసుడు ఒకడు బ్రిటిషు న్యాయమూర్తుల విచారణ నిమిత్తం ఈ కోటలోనే బందీగుడైనాడు. ఆనాడు అతడి నిర్బంధానికి కారణం భారత స్వాతంత్ర్యే సమస్యే.

ఇప్పుడు బ్రిటిషువారు విచారణ జరపబోతున్న తొలిముద్దాలో ఘుంగురు ఆఫీసర్లు ఉన్నారు; వీరు హిందూ, ముస్లిం, సిక్కు తెగలకు చెందినవారు. వీరు ఉన్నతకుటుంబాలకు చెందినవారు. హిందువులు పంజాబు హైకోర్టు న్యాయమూర్తి ఆత్రరామ్ కుమారుడు. ముస్లిం వ్యక్తి బంగువులు అనేకమంది ఈ యుద్ధంలోనే బ్రిటిషువారి పక్షాన పోరాడారు.

వీరందరి పరిస్థితీ ఏ విధంగా వున్నదీ కర్లిస్తాను:

పి. కే. సహగల్: చాలా పొడగరి; చక్కగా వుంటాడు. నల్లటి క్రాపు మనకకు దువ్వుకుంటాడు. ఆనాడు శాసనసభాభవనంలో బాంబు వేసిన భగత్ సింగ్ మాదిరివాడే నని అంటారు.

షాహనవాజ్ మరొక నాయకుడు. ఇతడు బహాదురుడైనవాడు! కులాసా, దిలాసాగా వుంటాడు. తీర్చిదిద్దినముఖానికి స్వల్ప గోధుమవన్నె మీసాలు శోభ తెస్తుంటవి. ఇతడిది చామనచాయ. వీరిద్దరిలో ఎవరు తెలివైనవారో నిర్ణయించడం కష్టం. ఉభయులూ ఇంగ్లీషుభాషలో చక్కగా ప్రసంగించగలరు; బాగా వ్రాయగలరు.

మాజీవ్యక్తి జి. ఎస్. ఢిల్లోనికుక్కజాతి వ్యక్తి నన్నగా కనపడం చేసిన ముఖం. ఇతడి విశిష్టత ఏమిటంటే: తన భవిష్యత్తు ఏవిధంగా పరిణమించినప్పటికీ ఫరవాలేదనే ధీమా కనిపించడమే. మిన్న మిగిలి మీదపడినప్పటికీ, ఏమాత్రం చలించని వ్యక్తి. ఈ ప్రపంచాన్నే రెక్కకెట్టని స్వభావం.

ఈముగ్గురూ "భారతజాతీయసైన్యం" యుక్తి ఫొటోలు ధరించివున్నారు. భారతీయులను యదానిధారములనే ఈదుగుర్లు పోలివుంటవి. చేతిమీద మాత్రం 'భారతజాతీయసేన' చిహ్నం వుంటుంది. తమ ఘోదాకు సంబంధించిన ప్రత్యేక లాంఛనాలను వేటినీ వీరు ప్రస్తుతం ధరించడం లేదు.

వీరందరివయస్సు 25 మొదలు 30 వరకు వుంటుంది. ఏపరిస్థితి ఏర్పడినప్పటికీ, ఎదుర్కొనడానికి సిద్ధంగా వీరు అతి ప్రశాంతంగానూ, చాలా ధైర్యంగానూ వున్నారు. లార్డ్ వేవెల్ వీరిని కాపాడవచ్చు.

భారత సైనికోద్యోగులలో బ్రిటన్ అంటేగల విద్వేషం

ఈ సారి శాసనోల్లంఘనోద్యమంలో వారు తప్పక ప్రధానపాత్ర వహిస్తారు

డేవిడ్ కార్పెంటర్ అనే ఇంగ్లీషు ఉద్యోగి అభిప్రాయం

లండను, అక్టోబరు 12: "ఇంగ్లాండు అంటేనూ, ఈ దేశానికి చెందిన ఏ విషయం అన్నా ప్రజల హృదయాలలో అగ్నిపర్వతంలా పెరుగుతున్న ప్రబల విద్వేషమే భారత రాజకీయ పరిస్థితికి చెందిన ప్రధానవిషయం. నిరాశతో గడిచే రోజు రోజుకూ ఎక్కువౌతున్న విముఖత్వంతో ఈ విద్వేషం పెచ్చు పెరుగుతోంది.

"ఈ విద్వేషం భారత సైన్యంలో వ్యాపించినంత ప్రబలంగా ఇంకెక్కడాలేదు. సైనికోద్యోగులలో ఉన్నంత ఉద్ధృతంగా సైన్యంలోకూడా లేదు."

"నిర్లక్ష్యంవల్లగానీ, ప్రపంచంలో ప్రాధాన్యం పొందాలనే ఉద్దేశంతోగానీ, భారతదేశంనుంచి వచ్చివేయడానికి ముందు ఆ దేశాన్ని సమైక్య పరచాలనే నిజమైన కోరికవల్లగానీ—మళ్ళీ శాసనోల్లంఘనం ప్రారంభం అయేవరకూ వ్యవహారాలను ఇట్లాగే జరుపుకుంటూ వచ్చేటట్లయితే, ఈసారి ఉద్యమంలో ప్రజలతోపాటు సైనికులుకూడా పాల్గొంటారు. సైనికోద్యోగులే వారికి నాయకత్వం వహిస్తారు."

అని డేవిడ్ కార్పెంటర్ అనే ఇంగ్లీషు ఉద్యోగి ఒకడు రాడికల్ పార్టీవారి పత్రిక 'ట్రిబ్యూన్'లో ఈవారం ఒక వ్యాసం వ్రాశాడు. ఇతడు ఈ మధ్యనే భారతదేశంనుంచి తిరిగి వచ్చాడు.

భారత సైన్యంలో ఉద్యోగి హోదాలోఉన్న 20 మంది యువకులతో తాను తరచు జరుపుకూవచ్చిన సంభాషణలవల్ల తనకీ అభిప్రాయాలు కలిగినట్లనేడు వ్రాశాడు. ఇతడు సంభాషణలు జరుపుకూ వచ్చిన 20 మందిలో 6 గురు హిందువులూ ఒక పార్సీ, 13 గురు ముస్లిములూ నట.

భవిష్యద్భారత రాజకీయులలో వీరు తప్పకుండా ప్రధానపాత్రను వహిస్తారని ఇతడు వ్రాశాడు.

సైన్యంలోఉండి గడించిన అనుభవం ఫలితంగా వారికి శత్రువు అంటే ద్వేషం తక్కువ కాకపోయినా, బ్రిటిషు వారంటే ద్వేషం ఎక్కువయింది.

సైన్యంలో ప్రత్యక్షముయే వివక్షతా, తామే అధికులనీ సమర్థులనీ తోటి బ్రిటిష్ ఉద్యోగులు కనపరచే అహంభావం, ఆధిక్యతా వీటివల్ల ఏర్పడిన ప్రజల వైముఖ్యం తోటే వీరు సైన్యంలోనుంచిబయటికివస్తారు

భారతదేశం శక్తివంతంగా ఉండడానికి ఐక్యతఅవసరమనీ ఆదేశం తనకుతానే పంపాలించుకోవాలనీ వీరి దృఢనిశ్చయం.

భారత సైన్యంలోని ముస్లిం ఉద్యోగులలోనే చాలామంది పాకిస్థాన్ కి వ్యతిరేకులనీ, పండితజవాహర్లాల్ నాయకత్వాన ఏర్పడే ప్రభుత్వంలో వారు విశ్వాసం నెల్లడించారు. కాంగ్రెస్ ఇంతవరకూ అంగీకరించిన రాయితీలే ముస్లిం ప్రజాబాహుళ్యపువిశ్వాసాన్ని పొందగలవనీ వారన్నారు అనిడేవిడ్ కార్పెంటర్ వ్రాశాడు.

లార్డు వేవెల్‌ను భారతీయులు చాలామంది నిజమైన స్నేహితుడుగా పరిగణిస్తున్నారనీ, అతడికి అమోఘమైన ప్రతిష్ఠ వచ్చిందనీ, బ్రిటిష్ ప్రభుత్వంకూడా లార్డు వేవెల్ మాదిరిగా మనస్తూర్తిగా ప్రవర్తించి, స్వపరిపాలన అన్నమాట నిజమేననిపిస్తే భారతప్రజ ప్రజాస్వామిక ఇంగ్లండుతో మైత్రి నెరపుతారనీకూడా కార్పెంటర్ వ్రాశాడు.

550 భారతీయవైమానిక శాఖ ఆఫీసర్ల ఉద్వాసన

(ఆంధ్రపత్రిక విలేఖరి)

న్యూఢిల్లీ, అక్టోబరు 12: భారతీయ వైమానిక దళాలకు చెందిన 550 మంది ఆఫీసర్లను ఉద్యోగాలనుంచి ప్రభుత్వం తీసివేయబోతున్నది. మొత్తం 1200 మంది భారతీయులు ఈ ఉద్యోగాలలో వున్నారు. ఇప్పుడు ప్రభుత్వం తొలగించబోతున్న 550 మంది విమానపరిపాలక శాఖలకు ఆశ్రయాలకు సంబంధించినవారు. శాంతి సమయంలో మామూలుగా వైమానిక దళాలకు చెందినవారే పరిపాలనా బాధ్యతలను కూడా నిర్వహించడం ఆచారం.

రాష్ట్ర అభివృద్ధి స్కీములు

కేంద్రప్రభుత్వ విరాళాలు ఇచ్చే విధానం

('ఆంధ్రపత్రిక' విలేఖరి)

న్యూఢిల్లీ, అక్టోబరు 12: అవసరంగా జరగవలసిన రాష్ట్ర అభివృద్ధి స్కీముల నిమిత్తం కేంద్రప్రభుత్వం ఇవ్వదలచిన విరాళాలలో నాల్గోవంతును రాష్ట్ర ఆదాయాలను బట్టి విభజిస్తుందని తెలుస్తున్నది. కేంద్రపరిపాలనకింద వుండే, ఢిల్లీ, అజ్మీర్, ఖాన్, కూర్గ్ ప్రాంతాలపని మినహాయించే, ఇండియా ప్రభుత్వం 50 కోట్ల రూపాయలు ఈ విధంగా వివిధ రాష్ట్రాలకూ ఇస్తుంది. బెంగాల్, పంజాబ్, బొంబాయి మొదలైన రాష్ట్రాలకు ఎక్కువ వాటాలు వచ్చే అవకాశం వున్నదన్నమాట. సచ్చిదీలవల్ల నడిచే ఒరిస్సా మొదలైన చిన్న రాష్ట్రాలకు కొత్త నియమం వర్తిస్తుంది. కొన్ని చిన్నరాష్ట్రాల వ్యయాన్ని దాదాపు పూర్తిగా కేంద్రప్రభుత్వమే భరించవచ్చు. దేశ ఆర్థిక జీవితంలో మాంద్యం ఏర్పడే ప్రమాదం వుంటేనే రాష్ట్రాలు స్కీములను ప్రారంభించవలసివుంటుంది. సాధ్యమైనంతవరకు జనానికి వృత్తి ఏర్పాటు చేయడానికే వీటిని ప్రభుత్వం ఉద్దేశించింది యుద్ధకారణంగా నిలచిపోయిన కార్యకలాపాలను ఇందుతో సాగించవచ్చు.

విమెన్స్ ఆక్సిలరీకోర్ మొదలైన శాఖలకు చెందిన సుశిక్షితులైన స్త్రీలను పారిశ్రామిక సంస్థలలో "లేడీవెల్ ఫేర్" ఆఫీసర్లుగా తీసుకోవడం అవసరమని ఇండియా ప్రభుత్వం ఎంప్లాయర్స్ అసోసియేషన్‌కు ప్రత్యేక సర్క్యులర్ ద్వారా తెలియజేసింది.

పాలస్తీనా అరబ్బులతో బ్రిటిష్ ప్రభుత్వ ఒడంబడిక

డమాస్కస్‌లో యూదుల వ్యతిరేకోద్యమం

(యునైటెడ్ ప్రెస్)

లండన్, అక్టోబర్ 12: తాత్కాలికంగా ఒక సంవత్సరం పాటు అవలంబించే విధానం విషయమై బ్రిటిష్ ప్రభుత్వం పాలస్తీనా అరబ్బులతో ఒక ఒడంబడిక చేసుకున్నట్లు యునైటెడ్ ప్రెస్ రాజకీయ విలేఖరికి విశ్వసనీయవర్గాలద్వారా తెలిసింది.

ఈసంవత్సరం వ్యవధిలో, దీర్ఘకాల విధానం విషయమై ఒకనిర్ణయానికి రావాలని బ్రిటిష్ ప్రభుత్వం అనుకొంటున్నది. పాలస్తీనాను బ్రిటిష్ యూదమాన్యాన్నుంచి తప్పించి, సంయుక్తరాజ్యాల తీర్పునకు బ్రిటన్, అమెరికాల ధర్మకర్తృత్వంకిందికి తేవాలని ఉద్దేశమట.

ఈ ఒడంబడిక సారాంశం అక్టోబరు ఆఖరులోగా పార్లమెంటులో ప్రకటింపబడుతుంది. లోగడ ప్రకటించిన "వైట్ పేపర్"కు నవంబరు మాసంలో కాలం తీరిపోతుంది. అప్పటినుంచీ ఈ ఒడంబడిక అమలులోకి వస్తుంది. వైట్ పేపర్ విధానానికి కొత్త విధానానికి ఆట్టే తేడా ఉండదని బ్రిటిషు విదేశాంగమంత్రి బెవిన్ అరబ్బులీగ్ ప్రధానకార్యదర్శి అజ్జాంబేతు కలుసుకున్నప్పుడు ఆయనతో చెప్పాడని అనుకుంటున్నారు.

పాలస్తీనాకొరకు ప్రాణాలర్పిస్తాం

పాలస్తీనాకొరకు 'ప్రాణాలర్పిస్తాం' 'అల్లా మాపక్షాన ఉన్నాడు. విజయంమాదే' అనే నినాదాలతో డమాస్కస్‌లోని విద్యార్థులు ఊరేగింపు చేశారు. వేలకొలదీ ముస్లింలు ఆ నినాదాలను ఉత్సాహధ్వనులతో ప్రతిధ్వనించారు. స్థానిక మసీదులో మధ్యాహ్నపు ప్రార్థనలు ఆయాక, పాలస్తీనా అరబ్బుల చేతినుండి జారిపోతేగల ప్రమాదాన్ని ఊహించి ఉద్బోధించాడు. పాలస్తీనా యూదులపరమైపోతే అరబ్బు ప్రపంచంలో ఏర్పడే చీలికనుగురించి ఆయన ఉద్ఘాటించాడు. అరబ్బురాజ్యాల అధిపతులకు, శోకం చేసుకోవలసిందంటూ చేయవలసిన విజ్ఞప్తులను ఆయన వివరించాడు.

యూదులు తయారుచేసే వస్తువులను బహిష్కరించాలనీ, జేశేమంతటా దేశపు సమ్మెలు చేయాలనీ, విద్యార్థులు ప్రచారం చేస్తున్నారు. పాలస్తీనాలో యూదులతో వ్యాపారంచేసే దుకాణాల పేర్లనూ, వ్యక్తుల పేర్లనూ కలిపి, ఒక 'జాబితా' తయారు చేయడానికి విద్యార్థులు ఒక సంఘంగా ఏర్పడ్డారు.

యూదులు పాలస్తీనాలో అక్రమంగా ప్రవేశించేటట్లయితే, అరబ్బులు తమనూ, తమ దేశాన్ని రక్షించుకునేందుకు సిద్ధపడవలసివస్తుందని అరబ్బుదేశ విముక్తినిధి సంఘాధ్యక్షుడు అహ్మద్ షుకీరీ పాషా హైకమీషనర్‌కు పంపిన మెమోరాండంలో ప్రకటించాడు.

ఓటింగు అర్హత

మాజీ డిటినియులకు ప్రతిబంధకాలు

మదరాసు, అక్టోబరు 13: శ్రీ అబ్దుర్ రహీమానుగారు ఎం. ఎల్. ఎ. నిర్బంధం నుండి యిటీవలనే విడుదలచేయబడినవారు ఓటరుజాబితాలో తమపేరున్నప్పటికీ, 120 రోజుల నివాసం లేదనే ఆక్షేపణకు అవకాశం లేకుండా చేయమని మలబారు కలక్టరుని కోరగా, వారేమియు చేయజాలమన్నందున, నేడు ప్రభుత్వప్రధాన కార్యదర్శిని దర్శించిరి. వారును నిబంధనలను మార్చలేమనిరి.

ఈ ఆంక్ష ఆగస్టు ఉద్యమానంతరం నిర్బంధింపబడిన ప్రతివారికి వర్తించును. కనుక యీ ఆంక్ష ప్రభుత్వంవారు తొలగించుటకు ఉత్తరువు చేయకున్నచో ఒక వేళ ఎన్నికోబడిన కాంగ్రెసు అభ్యర్థులు ఎన్నిక యీ నియమం ప్రకారం రద్దుచేయమని ప్రత్యర్థులు కేసు చేయుటకు అవకాశముందునని ఎంచబడుచున్నది.

డా॥ పట్టాభి అభ్యర్థిత్వం

అధికసంఖ్యాకుల ఆమోదం

ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు వర్కింగ్ కమిటీ సమావేశము

బెజవాడ, అక్టోబరు 13: ఆంధ్రరాష్ట్రీయ కాంగ్రెసు కార్యసంఘము వారు నిన్న మధ్యాహ్నము టి. ప్రకాశము పంతులుగారి అధ్యక్షతను సమావేశమయినారు. సెంట్రల్ లెజిస్లేటివ్ ఎసెంబ్లీ ఎన్నికలకు వివిధ నియోజకవర్గాలనుంచీ కాంగ్రెసు అభ్యర్థులను నియమించే విషయము ఆలోచించినారు. ముప్పయి ఒక్క దరఖాస్తులు వచ్చినవి. ఆయా దరఖాస్తులను గురించి చర్చించి కమిటివారి సిఫార్సులతో బొంబాయిలో ఉన్న సెంట్రల్ పార్లమెంటరీ బోర్డువారు అభ్యర్థులను నిర్ణయించడానికి పంపదలచినారు.

రాష్ట్రీయ శాసనసభకు డా॥ పట్టాభి సీతారామయ్యగారు పోటీచేసే విషయమున్నూ చర్చించినారు. అధికసంఖ్యాకులు ఆయన నిలవవలసిందేనన్నారు. రాత్రి చాలా పొద్దుపోయేవరకున్నూ సమావేశమువారు అనేక విషయాలను చర్చించినారు.

సెంట్రల్ అసెంబ్లీ బడ్జెట్ సమావేశం

జనవరి 21 వ తేదీన

న్యూఢిల్లీ, అక్టోబరు 12: కేంద్రశాసనసభ బడ్జెట్ సమావేశం 1946 జనవరి 21వ తేదీన ప్రారంభమవుతుందని తెలుస్తున్నది. అంటే, ఈ సమావేశం మామూలుగా ప్రతిసంవత్సరం జరిగేతేదీకి మామూలుకాలముందుగానే ఈ సారి జరగబోతున్నదన్న మాట. ఇందుకు కారణాలు లేకపోలేదు. ఈ సంవత్సరం కేంద్రశాసనసభ శరదృతు సమావేశం జరగకపోవడం, అందువల్ల శాసనసభా కార్యక్రమం పెరిగిపోవడం ఒక కారణం. బడ్జెట్ సమావేశంలో చర్చించవలసిన కార్యక్రమం ఎక్కువగానే వుంటుంది. రైల్వేస్ ఆర్థిక స్థాయీ సంఘం ఒకటివుండాలి. ప్రస్తుతం ఇది లేదు. రైల్వేబడ్జెటును ముందు ఈసంఘం ఆమోదిస్తేనేగాని, కేంద్రశాసనసభలో ప్రవేశపెట్టడానికి వీల్లేదు. శాసనసభ శరదృతు సమావేశం ప్రారంభమయే మొదటి వారంలోనే ఈ సంఘాన్ని ఒకదాన్ని ఎన్నుకోవలసి వుంటుంది. రయిల్వేబడ్జెటును ఫిబ్రవరినాడు మధ్యలో శాసనసభలో ప్రవేశపెట్టడం ఆచారం. (స్వ వి)

ఇంకా 393 రాజకీయ ఖైదీలు

మదరాసు, అక్టోబరు 13 ఈ నెల మొదలు తేదీనకి దేశరాష్ట్రపు ఖైదీలలో యింకా రాజకీయఖైదీలు వివిధ నేరాలకు శిక్షలుపడినవారు మొత్తం 393 గురుగలరు. వారిలో డిఫెన్సరూల్సు శిక్షలు నారు 318, ఇతర సెక్షనులవారు 75 గురు.

కేంద్రశాసనసభ ఎన్నికలు

ఆంధ్రకాంగ్రెసుఅభ్యర్థులనియామకం

రాష్ట్రపార్లమెంటరీబోర్డు ఏర్పాటు

బెజవాడలో ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసుసంఘం కార్యవర్గం సమావేశం

(స్వకీయవిలేఖరి)

బెజవాడ, అక్టోబరు 13: ఆంధ్రరాష్ట్రీ కాంగ్రెసు వర్కింగుకమిటీ సభ గతరాత్రి కొంతవరకు జరిగినది. తిరిగి నేటి ఉదయం ట్రావెలర్సు బంగళాలోనే సమావేశమైనది. 18 మంది వర్కింగుకమిటీ మెంబర్లు నిన్న హాజరైనారు. అసెంబ్లీ సభ్యులైన యన్. నాగప్పగారు వర్కింగుకమిటీ మెంబరుగా కో ఆప్టు చేసుకోబడిరి.

ప్రస్తుతంఉన్న మద్రాసుజిల్లా కాంగ్రెసు కమిటీని రద్దుచేసి కొత్త కాంగ్రెసు కమిటీని మద్రాసులో ఏర్పాటుచేయవలసినదిగా బి. జగన్నాథదాసుగారిని కోరుచు తీర్మానం చేయబడెను. ప్రస్తుతం అమలులోనున్న మద్రాసుజిల్లా కాంగ్రెసు కమిటి సమర్థంగా సరిగా వ్యవహరించుట లేదనే కారణంచేత దానిని రద్దుచేయగోరిరి.

న్యాయపతి నారాయణమూర్తిగారిని విశాఖ గంజాముజిల్లాల కాంగ్రెసు అభ్యర్థిగా ఢిల్లీ అసెంబ్లీకి ఎన్నుకోబడుటకు నిర్ణయించిరి.

బి. యస్. మూర్తిగారు

మదరాసు మాజీ సార్లమెంటరీ కార్యదర్శియగు బి. యస్. మూర్తిగారు మదరాసు నగర నియోజకతరఫున ఢిల్లీ అసెంబ్లీకి ఎన్నుకోబడుటకై సూచింపబడిరి. మద్రాసు నగరంలోని కాంగ్రెసు కమిటీలు అక్టోబరు 15 తేదీని సమావేశమై యీనిర్ణయము, స్థిరపరచవలసియున్నది. మీటింగుకు డా॥ పట్టాభిగారు హాజరవుతారు.

నిన్న సాయంకాలము జరిగిన

వ్యవహార కార్యక్రమము

బెజవాడ, అక్టోబర్ 13: ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్ కార్యవర్గము కమిటీ అధ్యక్షులు శ్రీ టంగుటూరి ప్రకాశంపంతులుగారి అధ్యక్షతను ఇక్కడి రహదారి బంగళాలో నిన్న మధ్యాహ్నం సమావేశమైనది. 18 మంది సభ్యులు హాజరైనారు. వివరములు నిన్నటి పత్రికలో ప్రకటితమైనవి) సమావేశము 6 గం. జరిగినది. వివాదాస్పదమగు లేవి మామూలు విషయముల చర్చించి, తీర్మానించిన మీదట, ఒక పార్లమెంటరీ సబ్ కమిటీని ఏర్పాటుచేసినారు. 9 మంది సభ్యులుంటారు. శ్రీయుతులు ప్రకాశం, పట్టాభి రాజు, కళా వెంకట్రావు, వేమూల కూర్మయ్య, ఎలం సంజీవరెడ్డి, బెజవాడ గోపాలరెడ్డి, భోగరాజు పట్టాభి సీతారామయ్య, కల్లూరి చంద్రమౌళి గార్లు సభ్యులుగా ఉండునట్లు కమిటీవారు రాష్ట్ర కమిటీకి సిఫార్సుచేసినారు.

ఎన్నికల ప్రచారానికి ద్రవ్యం వసూలు చేయుట కాంగ్రెసు భవనమునకు ద్రవ్యం వసూలుచేయుట ప్రచారకుల నిధి వసూలు చేయుట బడ్జెటు అంచనాలు మున్నగునవి సభలో ఆమోదింపబడెను. ఈ బోర్డును జనరలుబాడీ ఆమోదించవలసియున్నది.

అభ్యర్థుల దరఖాస్తులు

శ్రీ పిఠాపురం మహారాజాగారు భూస్వాముల నియోజకవర్గం తరపున ఢిల్లీకి కాంగ్రెసు అభ్యర్థిగా నుండ కోరుచూ దరఖాస్తును పంపియున్నారు. మొత్తము 32 దరఖాస్తులు వచ్చినవి. అభ్యర్థులను నిర్ణయించుటకు అయిదు గంటలు సమాలోచన జరిగెను.

మదరాసులో తమిళనాడు, కేరళ ఆంధ్ర కాంగ్రెసు కమిటీల జాయింటు సమావేశం అక్టోబర్ 15 తే జరుగును. సెంట్రల్ భూస్వాముల సభ్యత్వస్థానము నకు వాణిజ్యసంఘాల తరపు సభ్యత్వస్థానమునకు వాణిజ్యసంఘాల అభ్యర్థులు ఆ జాయింటు మీటింగులో నిర్ణయింపబడుదురు.

శ్రీ ఎన్. జి రంగాగారు

గుంటూరు, కృష్ణా రు జిల్లాలకు ఢిల్లీ అసెంబ్లీ సభ్యుడుగా ఎన్నుకోబడుటకు కాంగ్రెసు అభ్యర్థిగా శ్రీ యన్. జి. రంగాగారు నిర్ణయింపబడిరి. ఇతరులెవరూ యీ అభ్యర్థిత్వమునకు దరఖాస్తు చేయలేదు.

కృష్ణా గోదావరి పశ్చిమ గోదావరి జిల్లాలు చేరిన నియోజకవర్గమునకు కాంగ్రెసు అభ్యర్థులుగా నుండకోరుచూ 12 మంది దరఖాస్తులు చేశారు. ఈ దరఖాస్తుల నన్నిటిని చాలా క్షుణ్ణంగా విమ

(4 వ పేజీ చూడుడు)

విశాఖనుండి-చిన్నగంజాంవరకు సాగునీరు

పోలవరం "సూపరు ప్రాజక్టు" వివరాలు

44 లక్షల యకరాలకు నీరు 75,000 కి. వా. విద్యుచ్ఛక్తి

మదరాసు, అక్టోబరు 13: డి॥ బి॥ ఎన్. గోవిందరాజయ్యంగారు, మదరాసు ఇరిగేషను చీఫ్ ఇంజనీరు యీ నెల 16 వ తేదీన ఇంగ్లాండు అమెరికాలకు పోయి, తుంగభద్ర, పోలవరం ప్రాజక్టుల నిర్మాణం గూర్చి అచటి శాస్త్రజ్ఞులతో సంప్రదించి, యంత్రసామగ్రి తెప్పించబడుతున్నారు. పోలవరం ప్రాజక్టు "సూపరుప్రాజక్టు" బ్రహ్మాండమయిన ప్రాజక్టనియు, యింత పెద్దడాము, యింతలో తైవనీతిలో కట్టే యత్నం యిటీవలకు అమెరికాలోగూడ జరుగలేదనియు, అమెరికను ఎక్సుపర్టు ఇంజనీరు శాస్త్రిగారు నుడివియుండిరి.

విశాఖపట్నం జిల్లాలో ప్రజకు సాలీనా 20 లక్షల టన్నుల బియ్యం తక్కువపడుచున్నవి. ఇందు సగం కొరత పోలవరం ప్రాజెక్టువలన తీరును. భద్రాచలం ఆనకట్టుక్రింద సాగువలన 12 ల ఎకరాలే అభివృద్ధి చెందినవి.

మారిజరుఅండుపను కంపెనీకి (అమెరికా) చెందిన డను అను ఇంజనీరుగూడ యీ స్థలంచూచి, ప్రాజక్టు వివరాలు తెలుసుకొని మంచిపనివారున్నచో పదేండ్లలోనే దీనిపూర్తిచేయవచ్చని తెలిపిరి. ఇటీవల ఇండియాప్రభుత్వం ఇంజనీరు కోస్లాగారుగూడ తణికీచేసి వచ్చిరి.

పడవప్రమాదాలు తగ్గును

పోలవరానికి 6 మైళ్లమారున రామయ్యపేటవద్ద నిర్మింపనున్న యీ డాము, రిజర్వాయరులు కలిసిన ప్రాజక్టు, ఇరిగేషను కొరకేగాక, విద్యుచ్ఛక్తి తయారు చేయుటకునూడ పనికివచ్చును. ఈ డాము కట్టుటవలన నదిలో సుమారు 100 మైళ్ల వరకు నావాయానం సుకరమగును. సుడిగుండాలు తగ్గిపోయి, ప్రమాదాల కవకాశం తగ్గును.

నదికడ్డముగా నిర్మింపనున్న డాము పొడవు 5,370 అడుగులు, ఎత్తు 893 అ. దాని పునాదులకు కావలసిన సిమెంటు కాంక్రీటు 460 లక్షల ఘన అడుగులు. బయటకట్టడంలో 1400 ఘ.ల అ. అనుబంధంగానుండే డాములకు 12 ల 70 వేల. ఘ. అ. మట్టిపని 1360 ఘ.ల అ.,

దీనివల్ల నేర్పడే రిజర్వాయరు (జలాశయం) పరిమాణం 5870000 ఘ. అడుగులు. మట్టర్సుఎత్తు 30 అ. వాటి దిగువ నుండు నీరుపోయేమార్గాలు "స్పిలువేలు" పొడవు 4850 అ. వాటినుండా పోయే నీటివడి అడుగునకు 665 కు సెక్సు. (సెకుండుకి అన్నిఘనఅడుగుల నీరుప్రవహించును) స్పిలువేల్సు సర్ ప్లస్సింగు ప్రమాణం 2 40 ల. ఘ. అ.

డాముపైనుండు రోడులెవలుల్ +203 పారపెటు లెవల్ +206. రోడుపెట్టు 28 అ.

రిజర్వాయరు నీటివిస్తీర్ణం (వాటరు స్పెస్సు) 488 చదరపుమైళ్లు. ఇందు బ్రిటిషుఇండియాలో 293, నైజాంవు 164, బస్తరు 14, జయపురం 12 చ. మైళ్లు. ఇపుడున్న గోదావరి ఇరిగేషను సాగునకు నీరు యిచ్చే కాల్వలకు గల స్లూయిసులందు నెంట్సు 7. క్రొత్త సాగుప్రాంతాలకు నెంట్సు ఎడమునైపు 5, కుడివైపు 10 యుండును.

ఇపుడు సాగునందున్న 210 లక్షల ఎకరాలకు అధికంగా నీరుయిచ్చుటే గాక, క్రొత్తగా 23½ లక్షల ఎకరాలకు యీ ప్రాజక్టువలన నీరులభించును.

ఎలక్ట్రిసిటీ 75,000 కిలోవాట్సు తయారగును. హైడ్రోఎలక్ట్రిక్ పైపులు 7 వుండును. ఇంకొకటి అదనంగా నుండును.

విద్యానాంధ్రోనున్న యిబ్బందులు

డాముకట్టుటే ఎక్కువ కష్టతరమైన పని. అచ్చోట ఎండకాలమందే నీటిమట్టం +43. డాముకి పునాదు వేయాలంటే నీటిమట్టానికి —190 అడుగుల లోతున వేయాలి. 65 అ లు నుండి 240 అ. దిగువ

4 వ పేజీ చూడుడు

మరువకుడు
రాబిన్‌సన్స్
పేటెంటు బార్లీ

వారి వ్యాపారము నిరాటంకముగా జరుగుట మొదలిడగనే ఈ నాణ్యమైన సరకు విరివిగా అంచుబాటులోయుండును.
ఒక శతాబ్దికి పూర్వము నుండి వాడబడుచున్నది

అమ్మకము

వజ్రములు మరియు రత్నములు, మాణిక్యములు, పగడములు మొదలైనవాటితో అమర్చిన ఆభరణములు అనగా మెడ గొలుసులు, గాజులు, నెమలిపోగులు, నెమలి గాజులు, ముక్కు పుల్లలు, వుంగరములు మొదలైనవి 1945 సం॥ అక్టోబరు 14 తేది ఆదివారము మధ్యాహ్నము 2 గంటలకు మద్రాసు, మౌంటు రోడు, (జెమ్స్ అండ్ జ్యూయలరీస్ ప్రక్కన) 1/28, జనరల్ పాటర్సన్ రోడునందలి నివాసములో వేలము పరుచుట వేయబడును. శుక్రవారం ఉదయం 11 గం॥ నుండి సాయంత్రం 6 గం॥ వరకు వేలము తనిఖీ చేసి కొనవచ్చును. వివరములు గల కేటలాగులు పంపి పెట్టబడుచున్నవి.

హ్యూజీ అండ్ కో, నిన్న మొంటు బ్యాంకు.

కథలు - గాథలు

(రెండవ భాగము)

వెల రు 1—4—0.

దిగవల్లి వెంకటశివరావు, బెజవాడ.

స్త్రీల ఆరోగ్యము, ఆనందమునకు

మెహతా కంపెనీవారి

సుందరి ఎలిగ్జిర్

SUNDARI ELIXIR

ఋతుకోపములకు దివ్యౌషధము. శ్రేష్ఠమైన ఆయుర్వేద, అలోపతిమందు దినుసులతో తయారుచేయబడినది. సుప్రసిద్ధ వైద్యులచే వాడబడుచున్నది.

కమిస్టు లందరికీ దొరుకును

K. S. Mehta & Co, Madras.

సైదాపేటలో ప్రధానస్టాకిస్టు

సెంట్రలుమెడికల్ స్టోర్స్, నీలిందరాయి.

బహిష్టు ఏ కారణంచేత యెంతకాలము నుండి నిలిచిపోయినను "చంబకి రేవని"వల్ల 24 గంటలలో క్రమపడును గ్యారంటీ యివ్వబడును. గవర్నమెంటు రిజిస్టర్డు. ఖరీదు రు 2-12-0. "దంపతి సఖ" కోరిన మాదిరి సంతాన నిగ్రహమునకు తప్పక పని చేయును. నిరపాయమైనది. శాశ్వతమునకు రు 4-4-0 లు తాత్కాలికము రు 1-8-0 లు. వీ. పీ. 12 అణాలు వేరు.

ఎగర్ "మదన్ విలాస్ రసాయన్" పుంస్త్వహీనత, స్వప్నస్థలితము, నరముల బలహీనత, ఆకలి మాంద్యము, దాతుపుష్టి లోపము మొదలైన వాటికి 7 రోజుల మోతాదు చాలును. ఖరీదు రు 2-8-0 లు.

KAVIRAJ M. KAVYATIRTHA,

70,Cornwalis Street, (A.P) Calcutta

బద్దన్న సేనాని

విశ్వనాథ సత్యనారాయణ

౬

బద్దన్నయు బాదమ్మయు నాన్నాను రాత్రి రెండుజాములవేళ తూర్పు వైపు పొలములో నొకచోట కలసికొనవలయునని నియమము చేసికొనిరి. బద్దన్న నాగయ్య పొలయ్యలతో కలసిమాటాడుచు నారాత్రి యచటికిపోవలేదు. బాదమ్మ యచటికిపోయి యతనికొరకు తెల్లవారువరకు ప్రతీక్షించి మునకంటికిపోయెను, అంతవరకు. నారికుపురకు పరిచయము, స్నేహము, నిన్న ప్రేమించుచుంటినగా నిన్న ప్రేమించుచుంటినన్న మాటలు, నిన్నటి దినమున కృష్ణయుసుకలలో చేసిన విహారములు. ఈ మాత్రమే సంబంధము. ఈ రాత్రి కలిసికొను నేర్పాటు బాదమ్మ చేసినదే. అచ్చటి కతడేమోరాలేదు.

తెల్లవారి బాదమ్మను, తిప్పన్నచూచెను. బాదమ్మ కనబెట్టని జోళ్లనులవలె నుండెను. ప్రతీక్షిగ్గ చేత నామె మొగ మంతయు నాసివత్తిలైయుండెను. ఆమె నిశాపరభాగమున మిక్కిలి దుఃఖించెను. ఆమె కన్నులవెంట నీరుకారి నెక్కిళ్లన్నియు మలినములైయుండెను. ఆమె మొగములో నుత్సాహములేదు. తిప్పన్న యామెమొగముచూచెను. తిప్పన్నకు రాత్రి యామెయింటిలో జేదనిమాత్రమే తెలియుచుగాని ఆమె మొగములోనున్న దైన్యముచూచి సంగతి గ్రహించగల నేర్పు లేదు. బాదమ్మ పరుసేసెంజ్లనుండి కాపురము చేయుచుండెను. ఆమె పూర్వమొక్కసారియైనను రాత్రిపూట నిలువెడలి పోలేదు. అది యదియే మొదటిసారి. తిప్పన్న యెట్లు భావించినను భావించవచ్చును. కాని తిప్పన్న భావము బద్దన్న ముఖముగానే పొగెను. తిప్పన్న బద్దన్నను సూర్పి వందవాగ్రలు విను చుండెను. అతడు కరవాలధారుని సంహరించిన విషయము తిప్పన్నకు పొగడ్తహేతువు కాలేదు. బద్దన్న సైన్యములు సమకూర్చుచుండెను. ఇది యంతయు రాజద్రోహముగా కనిపించెను. వాడేమో కుర్రవాడు.

ఒక సన్నివేశముచేత తప్పుక్కమన్నాడు. దానికై జనమందరు నాని నొక దైవముగా చూచుట తిప్పన్నకు గిట్టలేదు. దీనికంతకు కారణము బాదమ్మ బద్దన్నయందు కోర్కె కలదిగా గనిపించుటయేమో. తిప్పన్న వచ్చిన బాదమ్మను నీ వెచ్చటికిపోయితివని యడిగెను. బాదమ్మ సమాధానము చెప్పలేదు. తన పనియేదో తాను చూచుకొనుచుండెను. తిప్పన్న యిట్లనెను. 'నీవా మిండగానికొరకుపోయితివి. వాడు నీకన్న పదితరాలు చిన్నవాడు. వీరందరు కలిసి నాడొక పెద్దసూరు డనుకొనుచున్నారు. వానితండ్రి వానికి వివాహము చేయలేదు. వాడిట్టి వేషములు వేయుచున్నాడు. నీవు వానికొరకు పోయితివి. నే నెరుగుదును. నిన్నేమి చేసెదనో చూడుము. నిన్ను పుట్టింటికి జంపివేసెదను.' ఈ రీతిగా తిప్పన్న యెంత చదివినను బాదమ్మ సమాధానము చెప్పలేదు. సమాధానము లేకపోయిన కొలంది తిప్పన్న కొడలుముండుచుండెను. చివరకు తిప్పన్ని యొక్క కర్రతీసికొని బాదమ్మను పసరమును బాదినట్లు బాదెను. తిప్పన్న ఎంత కొట్టినను బాదమ్మ మాటాడలేదు. కుయిక్కు మనలేదు. చేయి యడ్డము పెట్టనులేదు. ఆమె మొగమునందు మాత్రము బాధపడుచుండెను. తిప్పన్న కొట్టి కొట్టి చివరకు విసుగుపొంది కర్ర దూరముగా పారవేసి నీవు నా యింటిలో నుండవద్దు పొమ్మని బాదమ్మను గెంటివారంభించెను. బాదమ్మ మొదట కదలలేదుగాని చివరకు వాని మంగిలి వదలిపోక లప్పినదికాదు. బాదమ్మ కెచ్చటికి పోవలయునో తెలియలేదు. బద్దన్న యింటికిపోవునా. బద్దన్న తండ్రి రానిచ్చునా. నిజానికి బద్దన్నకు తనకు నంతవరకు సంబంధములేదు. బద్దన్న యింతవరకు కృతజ్ఞతనుసే ప్రకటించెను. ఇట్లు పోయిన బాదమ్మను బద్దన్న తన యింటిలో నుంచుకొనునా? అంత ధైర్య మతనికి కలదా? రాజకీయములలో వాని మనస్సు పరిపక్వమైనట్లు కామవిషయమున పరిపక్వము కాలేదు. తానిప్పుడు పుట్టినింటికిపోయినచో కొప్పాకవాడవారు పొరుపము బ్రతుకుగా గలవారు. తన్ను పొడిచి చంపినను చంపవచ్చును. కొప్పాకకుపోవు ప్రసక్తిలేదు. కృష్ణలోపడి చనిపోవుటకును కృష్ణలో తిగినంత నీరులేదు. లేదని మొన్న తానే కదా బద్దన్నతో చెప్పినది. ఆమెకు తన ప్రాణమంతయు బద్దన్నగా కనిపించెను. తనకు వయసువచ్చినప్పటి నుండి ఆవయసుయొక్క పంట కనిపించలేదు. తనతండ్రి తిప్పన్నకు డబ్బుకోసమిచ్చినాడు. ఆతిప్పన్న పురుషుడేకాడు. వానిద్వారా భోగలక్షణములే లేవు. వానికి ప్రేమయనగానేమో తెలియదు. తనజీవితమంతయు తనప్రేమయంతయు పడియేండ్లుగా బద్దన్నకొసము ముడుపుగట్టి యుంచెను. అది యిప్పటికి పంటమొగము తిరిగెను. ఇప్పుడుపోయి యాత్మహత్య చేసికొని యిక్కడికికాక, యక్కడికి కాక యనుట యెందులకు. బద్దన్న యింటికి పోయెదను. ఏమి జరుగునో చూచెదను,' అనుకొని బాదమ్మ, కర్రదెబ్బలచేత నొడలు కందిలుకట్టిన బాదమ్మ, రెండుమూడు చోట్ల దెబ్బలచేత నొడలు చిట్లి నెత్తురు కారుచున్న బాదమ్మ, తెల్లవారలు నిదురలేమిచే నెడ్డుచుండుటచే కన్నులుబ్బి యెఱ్ఱబడిన బాదమ్మ, తల చీరి బాగిరిగానున్న బాదమ్మ, ఒకటేలల నార్మ హత్యాభిముఖముగా నున్న బాదమ్మను తనవాకిటియందు కూర్చుండియున్న బద్దన్న చూచెను. చూచిన వెంటనే బద్దన్నకు స్మృతి కలిగెను. ఆమెను తాను గడచిన రాత్రి తూర్పు పొలములో నొకచోటికి రమ్మనెను. కాదు, కాదు ఇద్దర మచ్చట కలసికొందమనుకున్నారు. ఆమె తనకోసము తెల్లవార లచటనుండెను కాబోలు. ఏదో యడవిజంతు వామెను తాకియుండును. ఆమె దాని మొగమునుండి తప్పించుకొని యిట్లు వచ్చియుండును. బద్దన్న యామెను చూచుటతోడనే లేచి ఆమెను కౌగలించుకొనెను. వారి కదియే ప్రథమ పరిష్వంగము. వారిప్రేమ యెట్లున్నదో వారి ప్రథమ పరిష్వంగ సమయముకూడ నట్లేయున్నది. బద్దన్న యిట్లనెను. "నీవు తెల్లవార లచ్చటనే యుందువనుకొనలేదు. కొంతసేపు నాకొరకుచూచి యింటికి పోయెదవనుకొంటిని. అచ్చటనే యుంటివి కాబోలు ఏమృగముపచ్చి నీ మీద పడెనా? అయ్యో! నేను రాత్రి రాజాలకపోతిని. నాకు వేరే రాచకార్యముండెను. దానితో నాకు తెల్లవారెను. నాకు నీవును ఆ రాచకార్యమును ఒక్కసారి తటస్థించిరి. నీకోసము మూడేండ్లైనను చూచితిని. నాలుగేండ్లైనను చూచితిని. అప్పుడింతైన నీసంగతి నాకు తెలియజేసితివి కావు. దేశమంతయు నా నెత్తిన పెట్టికొన్నప్పుడు నీసంగతి నాకు తెలియజేసితివి. నే నీ కృష్ణా గోదావరుల మధ్య నల్లలనాడు చుంటిని. నే నీ రెంటికిని కాకపోయునేమో. నిన్నే మృగము నీకెను,' చెప్పుచునెను. బాదమ్మ యెడ్చుచున్న పీకిన మృగముపేరు తిప్పన్నయని చెప్పెను. బద్దన్నకు వెంటనే పట్టరానంతకోపము వచ్చెను. అతను చరాలున యింటిలోనికి పోయి గోడవంకకు తగిలినియున్న కత్తిని తీసికొని ప్రసూనమద్యేళ్లు. బాదమ్మ వానిని పట్టుకొనెను. ఎచ్చటకు పోవుచుంటివని యడిగెను. బద్దన్న తిప్పన్నను నరకివచ్చెదను. వానికి నీవాదాధికార మేమికలదు. వాడు నిన్నెందుపకొట్టెను. వాడు నాస్త్రీని తాకవలసిన యవసర మేలవచ్చెను. బాదమ్మ నవ్వి యిట్లనెను. ఓయీ, నేనింతవర కతనిస్త్రీనే. నీవు నన్ను నీస్త్రీగా నెప్పుడు చేసికొంటివి? నీవు చేసికొన్నచో నతడు కొట్టెకి వాడికాడు. నీవు చేసికొనలేదు కనుకనే యతడు కొట్టెను. ఇంటినుండి గెంటివేసెను. అతడు గెంటివేయగా నేను పోదగిన స్థలములు మూడే కనిపించెను. అందులో బ్రతికినచో బ్రతుకదగిన దొకస్థలము. నిస్సందేహముగా చచ్చిపోవునవి రెండుస్థలములు. ఆ రెండును ఒకటి కొప్పాకయు, ఒకటి కృష్ణయు. అచ్చటికి పోయినచో మరణ మెట్లును తప్పదు. ఆ మరణము నిర్గరపచుకొనుటకు ముందు నీకడకు వచ్చితిని. ఇంకనీ యిష్టమునెను.

బద్దన్న వయసు చిన్నతనముచేత, క్షణయ విషయములందలి ప్రౌఢి యెరుగక పొవుట చేత, తాను స్వతంత్రించియే పేమి చేయలేడో, వానిని పరిస్థితులు బలవంతపెట్టి చేయించుచున్నట్లుండెను. బద్దన్నకు మనస్సుచేత నూహించువిషయములందు నెంతసువిశితత్వములకలదో కొన్ని లోక వ్యవహారములు తెలిసికొనుట యందంత మాంద్యములకలదు. తాను బాదమ్మను స్వీకరించుట యంత తేలికయనుకొనెను. చుట్టుపట్లనున్న లోకమునుండి కొందరు విషయములు గ్రహించుకురు. బద్దన్న కొలతబద్దవేసు. అది యతని యూహ; అతని యభిప్రాయము, అతని యిష్టానిష్టములు, అతని కోర్కెలు, వానిమీద నాధారపడియుండును. తాను బాదమ్మను ప్రేమించెను. అతని యుద్దేశ్యములో నది ధర్మము. అది యెవ్వరు కాదనరనుకొనును. అతని కందులో దోషము కనిపించదు. తాను ప్రేమించెను కావున నెవ్వరును దానిని దోషమనరాదు. అతని యహంకారము స్వాభిమానము. వాని యాత్మలో ముడివడెను. ఈ ప్రపంచమునకు మొట్టమొదటివాడు తాను. ఈ జగత్తు తనకోసమున్నది. ఇది తాను శాసించినట్లు నడుచవలయును. మనస్సు ఈ పద్ధతిమీద నడచును. ఒకొక్కక్షణము విచారించినచో నొక శకపురుషుడు, ఒకజేత, ఒక మహాశిల్పి యీ తరగతికి చెందినవారుగా గన్పింతురు. వారియందు నిట్టి భావమే లేకున్నచో వారా మహాకార్యములు చేయజాలకుందురు. అందుకనియే లోకోద్ధారకులు, లోకోపకారకులు, నైన మహాకార్యములు చేసినవారందరు కొన్ని విషయములలో మిక్కిలి స్వార్థపరులుగా కన్పించుదురు. నిరంకుశులుగా కన్పింతురు. వారు లోకాతీతులు. లోకము వారికొఱకు కాదు. వారు లోకముకొఱకు.

బద్దన్న బాదమ్మను తన యింటిలో పెట్టికొనినచో తండ్రి యేమనునో, ఊరేమనునో యని విచారించలేదు. ఆమె నచ్చటనుండి పొమ్మనెను. ఇరువురును గలసి లోనికిపోయిరి. బాదమ్మ స్నానము చేసెను. తల సర్దుకొనెను. కట్టుకొనుటకు వేరే చీరలేదు. ఆచీరయే తాల్చెను. ఇంతకు నా తెల్లవారుకడలేచి బద్దన్న తండ్రి యేదో పనిమీద పొరుగూరికి పోయెను. అతడు వారము పదిరోజులు వరకు రానని కొడుకుతో చెప్పిపోయెను. బద్దన్నకూడ నా ప్రొద్దునవే పొరుగూరు పోవలయునని కొందరితో చెప్పెను. బాదమ్మరానిచో నతడును పోయెనేమో. ఈ రీతిగా వారిరువురకింటిలో నేకాంతము దొరకెను.

తిప్పన్న బాదమ్మ వెడలిపోయిన తర్వాత మధ్యాహ్నమువరకు నామెను గూర్చిన ప్రసక్తి కలిగించుకొనలేదు. మనస్సులో నామె యేమైనదో; యేమునో యన్న భయములేకపోలేదు. కాని బిడుపుకొలది నామెను గూర్చి జెడుకలేదు. మధ్యాహ్నము దాటిన తర్వాత నెదుకనారంభించెను. ఎచ్చటికిపోయినదో యెవరును చెప్పినవారులేరు. బద్దన్న యింటికి పోయి చూడవలయునను కొనెను. కాని మనస్కరించలేదు. ప్రొద్దు గ్రుంకువేళ కావరినోపోయి బద్దన్న యింటిలో నున్నదేమో మానిరమ్మనెను. బద్దన్న యు బద్దన్న తండ్రియు నూరిలో లేరని వారు వీరు చెప్పిరి. అప్పటికిని నిశ్చయములేక తిప్పన్న తానే పోయి ప్రొద్దుగ్రుంకువేళ చూచెను. బద్దన్న యింటికి బయట గొళ్లెము వేసియుండెను. అతని మనస్సులో తేహతేహ ప్రారంభించెను. కాని కొంతవరకు ముంచికనికొని పుట్టింటికిపోయియుండునని కొంతే సమాధానపరచికొని యూరకుండెను.

బాదమ్మ వేసినట్లుపట్టి యుండెడి కాదికొనెను. బద్దన్నకుమరు కానెను. అదివరకు బద్దన్న యెరుగని యామె శరీరము తోసెనుగులుగా భావించెను. బాదమ్మ సుగుణ్ణ మీరు బాదమ్మ యధికారము గనిపించెను. ఆ యధికారమునకు తాను లొంగి కూడ నా యధికారముమీద తన కధికారమున్నట్లు భాసించెను. ఇంతభావనలేదు. లేకపోలేదు. దీనిని తలచుకొన్నచో నతయు నీ మహాసౌభ్యప్రవాహమునందు గలసిపోయి విడదీయరాకున్నది. ఇవి యన్నియు చిన్నబిందువులు. మహాప్రవాహమున బిందుపరిశీలన సాగనేసాగదు. చేయుటయు నిష్ప్రయోజనత.

ఒకనాటి ప్రొద్దున నా నాడు తన తండ్రి వచ్చునని బద్దన్నకు తోచెను. బాదమ్మతో చెప్పెను. ఇద్దరును నిర్వెఱపోయిరి. వారికి నాశ్చర్యము వేసెను. ఈ లిప్తపూర్వమువరకు నీ భావమే లేదు. ఇంతకు పూర్వము నిర్వెఱలేదు. ఇప్పుడీ నిర్వెఱ యెచ్చటనుండి వచ్చినది. ఈ వార్త నాల్గుదినములక్రింద తెలిసినచో నిట్లుండునా? అప్పటి తమ యొడ్లెరుగని స్థితిలో పెఱభావముయొక్క ముద్ర వారి మనస్సులమీద కలిగియుండునా? ఏడు దినములు గడచిన తర్వాత పెఱభావము యొక్క ముద్ర తమ మనస్సులమీద కలుగునంత విరళత తమ ప్రేమభావమునకు కలిగెనా? అట్లు కలిగినచో మరికొంతకాలమునకు ఆ ప్రేమభావము మరెన్నేని యితరభావములకు చోటిచ్చునుగదా! అంత చిక్కని యీ ప్రేమభావన వారము దినములలో నిట్లు సందువచ్చుటయేల. ఈ దోషమెచ్చటనున్నది. అనుభూతిలోనున్నదా?. ఒక భావము చిక్కగానుండి యనుభూతిచేత పలుచబడుటచిత్రముగా నున్నది. ఒక ద్రవ్యము కొంతభాగము వ్యయమై విరళవిరళమగును. అది కంటికి కనుపించును. ఒక భావము అనుభూతివశమందుట వ్యయమగుటవంటిది కాబోలు. అందుకనియే తరువాత దానికి విరళతాదశ ప్రాప్తించుట.

బద్దన్న తాను దుర్జయమందునిపోయి చూడవలయుననుకొనెను. నాగయ్య చెప్పినది దానికి సరిపోయినది. నాగయ్యవార్త తేకమునుపే సంబయ్య, మందయ్య, గొంకయ్యలలో నతని మనస్సు మందయ్యమీద నిలచుట యతని పక్వమైన యంతఃకరణమునకు గనిపించెను. ఇదివరకు తా నొక్కడే, మందయ్యకడకుపోనెంచెను. ఇప్పుడు బాదమ్మతో సహా పోనెంచెను. తనతండ్రి ఆ రాత్రి తెల్లవారినవేళ వచ్చును. తానును బాదమ్మయు నా రాత్రికే వెడలిపోవునట్లు నిర్ణయించుకొనిరి. బాదమ్మ యొక్క సుఖమునకు మేరలేదు. బద్దన్న యన్నచో గల విశ్వాసము పూర్వమునకు పదిరెట్లయ్యెను. ఆ నాటిపగలెల్ల నెంచలు గడచినవారముదినములు కన్న నిబ్బడిగా చల్లనైనట్లు కనిపించెను.

తోసెనుగులుగా భావించెను. బాదమ్మ సుగుణ్ణ మీరు బాదమ్మ యధికారము గనిపించెను. ఆ యధికారమునకు తాను లొంగి కూడ నా యధికారముమీద తన కధికారమున్నట్లు భాసించెను. ఇంతభావనలేదు. లేకపోలేదు. దీనిని తలచుకొన్నచో నతయు నీ మహాసౌభ్యప్రవాహమునందు గలసిపోయి విడదీయరాకున్నది. ఇవి యన్నియు చిన్నబిందువులు. మహాప్రవాహమున బిందుపరిశీలన సాగనేసాగదు. చేయుటయు నిష్ప్రయోజనత.

ఒకనాటి ప్రొద్దున నా నాడు తన తండ్రి వచ్చునని బద్దన్నకు తోచెను. బాదమ్మతో చెప్పెను. ఇద్దరును నిర్వెఱపోయిరి. వారికి నాశ్చర్యము వేసెను. ఈ లిప్తపూర్వమువరకు నీ భావమే లేదు. ఇంతకు పూర్వము నిర్వెఱలేదు. ఇప్పుడీ నిర్వెఱ యెచ్చటనుండి వచ్చినది. ఈ వార్త నాల్గుదినములక్రింద తెలిసినచో నిట్లుండునా? అప్పటి తమ యొడ్లెరుగని స్థితిలో పెఱభావముయొక్క ముద్ర వారి మనస్సులమీద కలిగియుండునా? ఏడు దినములు గడచిన తర్వాత పెఱభావము యొక్క ముద్ర తమ మనస్సులమీద కలుగునంత విరళత తమ ప్రేమభావమునకు కలిగెనా? అట్లు కలిగినచో మరికొంతకాలమునకు ఆ ప్రేమభావము మరెన్నేని యితరభావములకు చోటిచ్చునుగదా! అంత చిక్కని యీ ప్రేమభావన వారము దినములలో నిట్లు సందువచ్చుటయేల. ఈ దోషమెచ్చటనున్నది. అనుభూతిలోనున్నదా?. ఒక భావము చిక్కగానుండి యనుభూతిచేత పలుచబడుటచిత్రముగా నున్నది. ఒక ద్రవ్యము కొంతభాగము వ్యయమై విరళవిరళమగును. అది కంటికి కనుపించును. ఒక భావము అనుభూతివశమందుట వ్యయమగుటవంటిది కాబోలు. అందుకనియే తరువాత దానికి విరళతాదశ ప్రాప్తించుట.

బద్దన్న తాను దుర్జయమందునిపోయి చూడవలయుననుకొనెను. నాగయ్య చెప్పినది దానికి సరిపోయినది. నాగయ్యవార్త తేకమునుపే సంబయ్య, మందయ్య, గొంకయ్యలలో నతని మనస్సు మందయ్యమీద నిలచుట యతని పక్వమైన యంతఃకరణమునకు గనిపించెను. ఇదివరకు తా నొక్కడే, మందయ్యకడకుపోనెంచెను. ఇప్పుడు బాదమ్మతో సహా పోనెంచెను. తనతండ్రి ఆ రాత్రి తెల్లవారినవేళ వచ్చును. తానును బాదమ్మయు నా రాత్రికే వెడలిపోవునట్లు నిర్ణయించుకొనిరి. బాదమ్మ యొక్క సుఖమునకు మేరలేదు. బద్దన్న యన్నచో గల విశ్వాసము పూర్వమునకు పదిరెట్లయ్యెను. ఆ నాటిపగలెల్ల నెంచలు గడచినవారముదినములు కన్న నిబ్బడిగా చల్లనైనట్లు కనిపించెను.

బద్దన్నకు కనిపించెను. అతనికు తెల్పొర్వ మెరుగని యుక్త వినిత్రానుభూతిపొందెను. ఆయనుభూతి విశేషములో కనబడుచున్నదని తాను సంధించిపోయిన ప్రతిష్ఠా సౌభ్యమునగాని గడించిన శౌర్యధైర్యాదిచుర్యానుభూతిగాని, లభించిన నే నా యా కర్తవ్యమ్ము స్వాధ్యాయగాని యనుసరించుచున్న వేలాది జనములు చూపు గౌరవముయొక్క సుఖముగాని కతాంశమునకు రాలేదు. అతనికి తన యొడలు తనకు తెలియదు. అదివరకు కాలము నిముసములుగా, గడియలుగా జాములుగా గడచుచుండెను. ఇప్పుడా కాలమునందు విచ్ఛేదమే పోయెను. ఇప్పుడా కాలమునం దిచ్చట మొదలుపెట్టెను, నింత పరిణమించెనన్న విచ్ఛేదజ్ఞానమేపోయి కాలమొక యఖండ స్రోతస్సియై విజంభించెను. బాదమ్మయొడలు తిప్పన్న కొట్టిన దెబ్బలచేత తాకుటకు వీలులేకుండ నుండెను. తాకినప్పుడామె భాధపడుచుండెను. ఆమె యీ బాధనుండి యొక సౌఖ్యమును ప్రకటించుచుండెను. శరీరమునకు సంబంధించినట్లు బాధ, ఆ బాధకు ముఖములో కొంత వ్యక్తీకరణము, ఈ బాధకు దాటిన మనస్సులో నొకసుఖము, మొగములో నా సుఖమునకు సంబంధించిన సంతోషము మిక్కిలి స్పష్టమగుచుండెను. మరియు శ్రీ సౌఖ్య సంబంధమున, నిద్ర మెలకువ వచ్చిన సమయమున, తదనుభూతి విశేషము మిక్కిలి దట్టమై నిద్రా సమయ లుప్తకాలము సరిగ్గ విషయమున, నష్టమైనదిగా, కాన్పించదు. సంపాదితాధిక శక్తి సమన్వితమై నిద్ర తత్సుఖానుభూతికి దోహదప్రాయమై యుండును. అందుచేత బద్దన్న బాదమ్మలకు నిద్రపోయితిమని, మేల్కొంటిమను విశక్షణలేకపోయెను. దినములూరకే గడచుచుండెను. వారిరువురా యింటిలోనున్న సంగతి యారికి తెలియదు. వారికిని తెలియదు. పరస్పరము వారియొడళ్లు వారి కిక్షుఖండముల వలె పర్వపర్వ మధురములై యుండెను. వారి మనస్సు లాకారొకరి నొకరికి నెప్పటి కప్పుడు క్రొత్తని క్రొత్తనిగా కన్పించుచుండెను. ఆ క్రొత్త దనములో కొంత ప్రాతదన మున్నట్లుండెను. ఆ క్రొత్తదనము సిద్ధమనే, ప్రాతదనము ప్రత్యయము చే నూచింపబడుచుండెను, బద్దన్నకు నదియంతయు నొక క్రొత్తగానుండెను. ప్రథమ యౌవనదశావిర్భావమున తన శరీర సన్నికర్షము చేయు నిష్కంచుకము, నిశ్చేలమైనవరా రోహశరీరము పురుషుని మనస్సునకు నిదిమిత్తమని నిర్ణయింపరాకుండును. ఆమోహము దాని కదియేసాటి. లోకమునందు సర్వ భ్రాంతు లాకయెత్తు. ఆ భ్రాంతి యొకయెత్తు. బ్రతుకు బ్రతుకెల్ల పరమార్థదశ పొందినట్లు పురుషుడు భావించును. బద్దన్న ఆశిక్షితుడు. బాదమ్మ శిక్షితురాలు. తన యౌవనము ఫలించిన దన్న యనుభూతి శేషమునందు బాదమ్మకు క్రొత్తదనమున్నదిగాని బద్దన్నకు సర్వము క్రొత్తయే. బాదమ్మ బద్దన్నకు ఖడ్గవిద్య లోనే నడువుగారు. ఈ విద్యలోనను నడువే. బద్దన్నకు బాదమ్మయందు పూర్వమునకల నడుభావములో ఆమెవేరు, తానువేరు. ఇప్పటి నడువ్వభావనలో నామెయుతా నొక్కటే. ఆ యొక్కటైన తనములో నామె యెంత మేర నడువు, తా నెంత మేర శిష్యుడు? ఈ మేర నిర్ణయింపబడకేక యది వట్టిభావనగా నిలచియుండు తాను శిష్యుడైనమేరగూడ

మాంత్రా

పట్టులపై తేరగా వింటుకలను పంచును

బుట్టి బకటికి వెల రు. 5/-

తిరుమల్ వ్రాడర్స్

117, ఆర్మీనియన్ స్ట్రీట్, మద్రాసు.

విరేచన బద్ధకం

ఉపేక్ష చేయవద్దు

అట్లా చేస్తే

1. అలసట
2. బలశక్తి నన్నగిలుట
3. ముఖముమీద ముడతలు
4. చర్మముమీద పొక్కులు
5. నోటి దుర్వాసన
6. తలనొప్పి
7. తలదిమ్మ
8. కడుపునొప్పి
9. శరీరతత్వము బలహీనమొందుట
10. ఇంకా యితర జబ్బులకు కారణమగును

విరేచనబద్ధకమును పోగొట్టి దానివల్ల కలుగు యితర జబ్బులను నివారించుటకు మీరు ఆధారపడవలసినది

కాస్టఫీన్ మాత్రమే

అని తీపిగానుండు చాకోలేట్ విరేచనకారి బిళ్లలు

CASTOPHENE

C. 3

For Beauty & Lovely Complexion

HOUSE

BRILIANTINE SNOW FACE POWDER LIPS STICK ETC

Sole Agents: Shree VENKATESH TRADING AGENCIES 247, CHINA BAZAAR, RD. MADRAS.

ఆతంకనిగ్రహ

మాత్రలు

సుప్రసిద్ధమైన ఇండియన్ టానిక్. బలము, దార్ఢ్యము, ధాతుపుష్టికి యీ మాత్రలు దివ్యమైనవి. 32 మాత్రల డబ్బీ ఖరీదు రు. 1—4—0.

ఆతంకనిగ్రహ ఫార్మసి,

26, బ్రాడ్వే, మద్రాసు.

దొరకు దోడ్లు:

1. శ్రీనివాస మెడికల్ స్టోర్సు, పామ్కరోడ్. బెజవాడ.
2. ఆనంద్ ఫార్మసి, మచిలీపట్నం.
3. ఎం. వెంకటనారాయణ, వాల్టేర్, కాకినాడ.

500 పౌనులు బహుమానం

24 గంటలలో మీకు యౌవనం

"ఆటోజెన్" (విటమిన్ టానిక్) మూలంగా స్త్రీ పురుషులు, వారి మామూలు వయస్సు కన్న 15 మొదలు 20 ఏళ్ళు తక్కువ వయస్సు వారివలె కనిపిస్తారు. అట్టి యౌవనోత్సాహాన్నే అనుభవిస్తారు. శక్తిహీనత, రక్తం చెడిపోనడం, మనస్సు శరీరం అలసటచెంది వుండడం. మొదలైన పరిస్థితులలో దీనివలన మంచిగుణా కనిపిస్తుంది. ఆకలి పుట్టుతుంది. వారంరోజులలోనే శరీరం చూనిక 5 మొదలు 10 పౌనులు హెచ్చుతుంది కపోలములపై అరుణరేఖలు ఉద్భవిస్తాయి. మీప మంచి కాంతివస్తుంది. ముఖం కళకళలాడుతుంది. యౌవనదశలో వలె మీ చర్మం మృదువుగా వుంటుంది. ఆటోజెన్ మీ చూపులను ఆకర్షణంతం చేస్తుంది. బుగ్గలకు పెదవులకు అరుణకాంతి కలుగుతుంది, నెరసిన వెంట్రుకలు శాశ్వతంగా నల్లబడుతాయి. వృద్ధులకు కొత్తగా దంతాలు వస్తాయి.

"ఆటోజెన్" పరిశోధనాగారం స్విట్జర్లాండులో క్రుంగి కృశించిన శతవృద్ధునికి ఇచ్చి చూచారు. ఒక నెలలోపున ఈ దివ్యౌషధం ఫలితంగా అతనికి 30 ఏళ్ళవానికి గల ఆరోగ్యం యౌవనం చేకూరింది. ఇటీవల ఆత డొక యువతిని వివాహం చేసుకున్నాడు. హాలీవుడ్‌లోని నటీనటులు 80, 90 ఏళ్ళుగలవారైనా ఈ ఔషధం మూలంగా యౌవనం సంపాదించి, అత్యంతోత్సాహంతో రంగస్థలంపై నటిస్తున్నారు. యౌవనదశలో స్త్రీలు "ఆటోజెన్"ను ఉపయోగిస్తే, జీవితాంతంవరకు వారు యౌవన సౌభాగ్యాన్ని కాపాడుకోగలరు. అదే రీతిగా పురుషులు యౌవనదశలో దీనిని వాడినచో, చిన్నవయసులో వృద్ధత్వ లక్షణాలు రావు. తలవెంట్రుకలు నల్లబడుతాయి. ముఖం వికసిస్తుంది. ఆరోగ్యం, బలం చేకూరుతుంది, అసలు వయస్సుకన్న ఎన్నోయేళ్ళు చిన్నవాడివలె కనిపిస్తూ, యౌవనానందం అనుభవిస్తారు.

"ఆటోజెన్" ఒకసారి చాలాసేపు ఒక గజాపాత్రలో వుంచినమీదట ఆ పాత్రను ఎన్నిసార్లు గట్టిగా కొట్టినప్పటికి అది నిజంగా విరగనేలేదు. ఇంగ్లండులో వేలకొలది ప్రజలు దీనిని పరిశోధించారు ఇది ప్రస్తుతం ఇండియాలోకూడా దొరుకుతున్నది. వెంటనే మీరు "ఆటోజెన్"ను వాడండి. దానిప్రభావం, ఫలితాలు మీకే తెలుస్తుంది. మీరు ఈ టానిక్‌ను సేవించేముందు మీ శరీరం తూనిక తెలుసుకొండి. మీ ముఖాకారం ఏరీతిగా వున్నదో అద్దంలో చూచుకొండి. ఒక్క వారంరోజులు గడిచినతరవాత మళ్ళా మీరు అద్దంలో చూచుకొండి. అప్పుడు "ఆటోజెన్" మూలంగా కలిగిన ముఖవికాసాన్ని సత్ఫలితాలను మీరు గుర్తిస్తారు.

"ఆటోజెన్" ఇండియాలో వ్యాప్తం చెయ్యడంకోసం, కొద్దిరాలంబరకు దాని ధర రు. 5/- మాత్రమే. అటుతరవాత, దానిని అసలుధర రు. 30/- చొప్పున అమ్ముతాడు. యుద్ధపరిస్థితి మూలంగా సరకు పరిమితంగానే లభిస్తుంది. కేవలికి ఎంతో ఆలస్యమైపోవచ్చు కావున నేడే ఆర్డరు ఇవ్వండి.

గ్యారంటీ:- మేము కనిపెట్టిన ఈ అద్భుతౌషధం శక్తివంతమైనదనీ ప్రజలలో ఏ శాస్త్రజ్ఞులుగాని, వైద్యులుగాని నిరూపించగలిగితే, అందరికి 500 పౌనులు కొరకు బహుమతి ఇస్తాము.

ఉత్తర ప్రత్యుత్తరాలు ఇంగ్లీషులోనే జరపాలి.

OTOGEN LABORATORIES (ENGLAND)

27, NICHOLSON ROAD : : LAHORE

ప్రసిద్ధ కెమిస్టులవద్ద, స్టోర్స్‌లోను అమ్మబడుచుంది.

స్టాకిస్టులు:-ఆల్‌బట్ అండ్ కంపెనీ, కెమిస్ట్స్, మౌంట్‌రోడ్డు, మద్రాసు.

ది మౌంట్ ఫార్మసీ, మౌంట్‌రోడ్డు, మద్రాసు.

ది నేషనల్ ఫార్మసీ మార్కెట్ ప్రాంగణం, బెంగుళూరుసిటీ.

గుండె బాధలను

పోగొట్టుకొనుడు

మీరు పడిశెము సులభముగా పట్టునా? దగ్గు, ఊపిరితిత్తులను క్షీణింపజేయు పురాణ వ్యాధికే బాధపడుచుండి

కావలెను

కస్తూరి, కుంకుమపువ్వు, యింగువ వగైరాలను అర్డర్లు సంపాదించుటకు గాను పలుకుబడిగల యేజంట్లు కావలెను. కాలాన్ మయిన సరకులు.

OHREE MUSK DEPOT, Ludhiana,

మీ భవిష్యత్తు

5 ప్రశ్నలకు రు 3-8-0 పై బఠాక్కర్ ప్రశ్న రు 0-8-0 లు మీ వ్యాపార (వన) భావం సంవత్సరఫలం రు 5/- వి. పి. ఖర్చు రు 0-5-0 వ్రాయుకాలం లేక జాతకచక్రం పంపండి. రావినూతల-ఆంజనేయులు, జ్యోతిష-తర్కశాస్త్రజ్ఞుడు. కావలి (నెల్లూరుజిల్లా)

DEAFNESS

Partial or total—complicated with head noises and other troubles—how long and what causes, cured radically and permanently in four weeks by our safe, suret world-wide reputed and tested Herba, home-treatment. Guaranteed cent percent success Particulars on request.

KAMALA WORKS (A.P.) Panchpota, Bengal,

కోళ్లరోగనివారిణి

కోళ్లకునుకు, రోగమునకు దివ్యమైన మందు. మరియు, కోళ్లకుగలుగు సమస్తరోగములను కుదుర్చును. 250మాత్రలుగల సీసా వెల రు 1/4 పేకింగు,పోస్టేజి వేరు.వలయువారు దిగువచిరునామాకు వ్రాయుడు: కోళ్ల దొషహరాల, ఆలూరు, అల్లారిజిల్లా.

క్లినికల్ టెస్టులకు లాక్టోజన్ అద్వితీయమైనది.

LACTOLAN

దీనినివాడి ఏకారణంవల్ల వర్ధన పరవ్యాధినైనను పోగొట్టుకొనుడు

CALCUTTA CLINICAL RESEARCH
6, Chowringhee Road Calcutta.

మేము రు. 1,000 సవాలుచేస్తాము

ఒక అద్భుత సృష్టి

WE CHALLENGE Rs.1,000
A WONDERFUL INVENTION

MAGIC RING

మా ఉంగరం మాజికు, మెస్మరిజం పవరు సహాయంతో తయారుచేయబడింది. ఇది ఇంద్రజాలంలాగా పనిచేస్తుంది. ఈ ఉంగరం పెట్టుకున్నవా రెవరైనాసరే ఆతడు తలచుకున్నది ఎంతకష్టమైనదైనాసరే, చేతికి చిక్కునిదైనాసరే, నెరవేరుతుంది. ఇది మిమ్మల్ని ఎట్టిజబ్బులనుండైనాసరే ఏవిధమయిన ప్రమాదాలనుండైనాసరే రక్షిస్తుంది. దుష్టగ్రహదోషమంటుదు.మీరు ప్రేమ విషయాలలోను, వ్యవహారాలలోను, ఉద్యోగంలో జయం పొందుతారు. కావలసినంత డబ్బుసంపాదిస్తారు. ఒక్కమాటలో చెప్పాలంటే ఈఉంగరం మీకు అంగరక్షగా పనిచేస్తుంది. ఒకమాటు ఉపయోగించి దీని అద్భుతఫలితాలు తెలిసిరాత్రే కని పెట్టండి. ఖరీదు రు. 1-15-0, 3 రు 5 లు. 12 ధర రు. 13 మాత్రమే. ప్యాకింగు, పోస్టేజికి రు 0-13-0 లు అధికం. 2 (2-102)

పనిచేయలేదని ఋజువైతే ఖరీదు వాపసుచేస్తాం.

MOHINI BHANDAR, P.B. 233, LAHORE

ఉచితము: (గృహవైద్యము), యింద్రియ బలహీనత ఉబ్బసము, పడు, సిఫిలిస్, గనేరియా, టాన్సిల్, కుష్టు పక్షవాతము, స్త్రీలజబ్బులు, వగైరాలన్నిటికి ఖర్చు, క్రజుచేని గృహవైద్యము లోగడు పేరు వివరములు,జవాబుకోస్టేజివంపిన పంపబడును. జి. దానకిరాపు హోమ్యిజల్, అవనిగడ్డ, (కృష్ణా.)

కండ పుష్టికరము

ఆనందసుధ

సమస్తవ్యాధి హరము.

డాక్టర్ శ్రీపాద కృష్ణమూర్తి అండ్ సన్సు,

రాజమండ్రి. (M.S.M.Ry.)

అశ్వగంధాదితైలము

బంగారము : కస్తూరి గలది

మేహము, నిస్తత్వము, శుక్రనష్టము, వీర్యము పలుచబడుట, నరములబలహీనత, మధ్య నపుంసకత్వము, మొదలగునవి మాయమై పుష్టి తేజస్సు కలుగును, సంతోషశక్తి అతిశయించును.అత్యంత వీర్యవృద్ధికరము,బుద్ధిశోషణచేయువారికి అమృతము. అత్యద్భుతఫలప్రదాత రసాయనం. (20 రోజులకు) 20. తం. డబ్బీ రూ. 3/8: పోస్టు ఖర్చు 12 అ.

చరకాశ్రమము

95, పట్నంబజారు : : గుంటూరు.

బ్రాంచీలు:-రాజమండ్రి, నరసాపురం.

అమర్ చంద్ శోభాచంద్, మద్రాసు.

పునర్నిర్మాణ కార్యక్రమము

నీటిపారుదల - వ్యవసాయాభివృద్ధి

శ్రీయం సత్యనారాయణమూర్తి

యుద్ధానంతర పునర్నిర్మాణ కార్యక్రమములో మన వెన్నరాజధాని యొక్క ఔన్నత్య సంపదలకున్ను, యుద్ధములో పనిచేసినవారి నిరుద్యోగ సమస్యాపరిష్కారమునకున్ను, వివిధ కార్యక్రమములు జరుపుటకు గాను ప్రభుత్వమువారు 1361/2 కోట్ల రూపాయిలను ఖర్చుపరచు అంచనాతో అయిదేండ్ల ప్రణాళిక తయారుచేసారు. వ్యవసాయాభివృద్ధికానవలసిన నీటిపారుదల వసతుల నేర్పాటు చేయుటకు గాను ఆ 136 1/2 కోట్లలో 27 1/2 కోట్ల రూపాయిలు ప్రత్యేకించబడినవి. మన రాజధానిలో యింతవరకు ప్రభుత్వము యేర్పాటుచేసిన నీటి వసతుల వలన 76 లక్షల యకరములున్ను, నూతుల నీటి వలన 11 లక్షల యకరములున్ను సాగవుచున్నవి. ఈ 87 లక్షల యకరములనుండి వచ్చు పంట మన రాజధానిలోనున్న 5 కోట్ల 10 లక్షల ప్రజలకు సరిపోవుటలేదు. ప్రతిసాలునా 21 లక్షల టన్నుల బియ్యము కొంత అగుచున్నది. ఈ లోటును పూర్తి చేయుటకుగాను, యింకను 40 లక్షల యకరముల భూమిని పల్లపు వరిపంట సాగునకు తీసుకొని వచ్చుట ముఖ్య అవసరమైయున్నది. ఇందునిమిత్తం ప్రభుత్వమువారు విశేషముగా ప్రాజెక్టులను నిర్మించుటకు వుద్దేశించి యస్టిమేట్లు కూడా తయారుచేయించినారు. యీ ప్రాజెక్టుల నిర్మాణము ముందుగా క్షామములచే పీడింపబడే జిల్లాలలో ప్రారంభింపదలచిరి. ఈ పంచవర్ష ప్రణాళిక క్రింద యేర్పాటుచేసే వసతులవలన, బియ్యము కొరత 21 లక్షల టన్నులలోను 11 లక్షలు పూర్తికాగలదు. దర్మిలాను, మరల యేర్పాటు చేయబోయె రెండవ, మూడవ పంచవర్ష ప్రణాళికలలో శేషించిన 10 లక్షల టన్నుల బియ్యము కొరత తీరిపోగలదు.

జొన్న, మొక్కజొన్న, చోడి వగయిరా మెట్ట సస్యములకు పల్లపు వరిసాగునకు కావలసిన నీటిలో మూడవవంతు మాత్రమే కావలసివుండును. కావున పల్లపు వరిపంటకు నీరును యెక్కువగా ఖర్చుపరచుటకంటె జాగ్రత్తగా మెట్ట సస్యములకు సస్యయిచేసినచో ఎక్కువ లాభకరముగా నుండును. మన దేశమును బ్రిటిషు ప్రభుత్వము పరిపాలనచేయుట ప్రారంభించనది మొదలు నేటివరకు చెన్నరాజధానిలో వ్యవసాయ అభివృద్ధికిగాను, నీటి వసతుల నిర్మాణమునకు 21 కోట్ల రూపాయిలను వ్యయపరచిరి. అట్టి స్వల్పమైన ఖర్చుతో నిర్మించిన స్కీములు యీ రోజున యెక్కువగా వడ్డీ నిచ్చుచున్నవి. కావేరి నది వలన నూటికి రు. 11 లు, కృష్ణానది వలన నూటికి రు. 15 లు, గోదావరి నది క్రింద నూటికి రు. 17 లు వడ్డీ కిట్టుబాటగుచున్నది. ప్రస్తుతము నిర్మింపబోయె స్కీముల క్రింద అట్టి కిట్టుబాటు కానేరదు. ఏలననగా వీనిలో చాలాభాగము రిజర్వాయర్ల నిర్మాణమైవున్నవి. కావున సాగునకు వచ్చు ప్రతి యకరం భూమికి రు. 150 లు లగాయతు రు. 200 లు వరకు ఖర్చుకాగలదు. పంచవర్ష ప్రణాళికలో ఉద్దేశింపబడిన ప్రాజెక్టులలోనిది బళ్లారి జిల్లాలో తుంగభద్రాప్రాజెక్టు. ఈ ప్రాజెక్టు పని ప్రారంభించినారు. యీ ప్రాజెక్టు క్రింద 3 లక్షల యకరములు భూమి మెట్టసాగునకు వచ్చును. అందులో 36000 యకరములు పల్లపు సాగు. 2. కోయంబత్తూరు జిల్లాలో దిగువ భవానీ ప్రాజెక్టు. దీని క్రింద 2 లక్షల యకరముల భూమిన్ని, కడప జిల్లాలో గండికోట రిజర్వాయరు క్రింద 1 లక్ష యకరముల భూమిన్ని మెట్టసాగు చేయుటకుగాను యేర్పాట్లు చేయబడి వున్నవి. ఇవిగాక, 1 మధుర జిల్లాలో వైఘయ్ ప్రాజెక్టున్ను, 2. అనంతపురం జిల్లాలో యెగువ పెన్నార్ ప్రాజెక్టున్ను, 3. మలబారు జిల్లాలో మలంపూజ ప్రాజెక్టున్ను, 4. గోదావరిజిల్లాలో పోలవరం రిజర్వాయరు ప్రాజెక్టున్ను నిర్మింపబడుటకు వుద్దేశింపబడివున్నవి. యీ నాలుగు స్కీములన్ను యెక్కువగా పల్లపు వరిపంట సాగునకే ఉద్దేశింపబడినవి. యీ ప్రాజెక్టులకు తోడుగా కావేరి, కృష్ణా, గోదావరి డెల్టాలలో ప్రస్తుతం అమలులోనున్న మురుసునీటి వసతులను వృద్ధిచేయుటకు యేర్పాట్లు చేయుదురిరి. ఇదియుగాక, పర్వతాలమీద కొంత ప్రదేశములు గుండా వచ్చే వరదనీటివలన డెల్టా ప్రదేశములలోని సస్యములకు దుంపకు నష్టము కలుగకుండా వరదనీటిని అరికట్టి నీటివాడుకకు రిజర్వాయర్లు యేర్పాటుచేయ నుద్దేశించినారు.

యీ స్కీములు అటులుండగా యీ మధ్యను అనగా రెండు సంవత్సరముల లోపున అధిక ఆహార పుష్టత్పత్తికిగాను ప్రభుత్వమువారు దాదాపు 96 లక్షల రూపాయిలు ఖర్చుచేసి సుమారు 54000 యకరముల భూమికి నీటి పారుదల వసతులు యేర్పరచినారు. కాని యీ సమస్త అయకట్టు భూములు గడచిన రెండు సంవత్సరములలోను పూర్తిగా సాగునకు రాలేదు. అధిక ఆహార ఉత్పత్తికిగాను యీవల దక్షిణమునవున్న పట్టుకోట్ట ప్రాంతమందు క్రొత్తగా 50,000 యకరముల భూమి సాగునకు తేబడెను. యెందుచేతనగా ఆ ప్రదేశములో లోగడ మెట్టగాను ప్రాజెక్టుక్రింద త్రివ్వన కాల్వలు సిద్ధముగా నున్నవి. భవిష్యత్తులో ప్రభుత్వమువారు రైతులకు సాగుచేసిన యకరమునకు పది రూపాయల చొప్పున యీ నాలు యిస్తూ రెండుసంవత్సరముల పర్యంతము నీటి సన్ను ముదరా యేర్పాటు చేసినారు. వీనికి తోడు పశువులు వగైరాలు కొనుటకు గాను, ధారాళముగా అప్పులు మంజూరుచేసి పౌకర్యములను కలుగచేసినారు. కావున 50,000 యకరములు త్వరలో సాగునకు తెచ్చుటకు అవకాశములు కల్గెను. కృష్ణా, గోదావరి జిల్లాలలోకూడా సముద్ర ప్రాంతములందున్న గవర్నమెంటువారి గయాళు భూములను బాగుపరచి వ్యవసాయమునకు లాయఖుగా చేయుటకుగాను, మూడు సంవత్సరముల పర్యంతము నీటి సన్ను ముదరా యిచ్చే యేర్పాట్లు చేసిరి. యీ గయాళు భూములను శ్రద్ధ కలిగి సట్టుదలతో సాగుచేయగల రైతులకు అయిదు సంవత్సరముల మరతువైన కవులునకు యిచ్చిరి. ఇవి యిట్లుండ, యీ స్కీములన్నిటిలోను, తెలుగు ప్రజల భాగ్యోన్నతికి ప్రధానమైనవి రెండు ప్రాజెక్టులు గలవు. అందులో మొదటిది తుంగభద్రా ప్రాజెక్టు. యీ ప్రాజెక్టు పనిని ప్రారంభించుటకు మద్రాసు గవర్నరుగా రిచే 28-2-45 తేదీని శంకుస్థాపన చేయబడెను. ప్రస్తుతంలో 3 డివిజనులు 1 సర్కిలు యేర్పాటు చేయబడినది. వీరు, హోస్పేటనుండి, డాము వరకు కావలసిన రోడ్లు వేయుచున్నారు. అక్కడ పని చేయవలసిన వుద్యోగస్థుల వసతులకు గృహముల నిర్మాణము వగయిరా పనులు జరుగుచున్నవి. డాము నిర్మాణమునకు కావలసిన ప్రాథమిక యేర్పాట్లన్నియు జరుగుచున్నవి. అసలు డాము కట్టుబడి 1947 సంవత్సరములో ప్రారంభము కాగలదు.

యీ సంగభద్రా ప్రాజెక్టుకు నీరు మద్రాసు ప్రభుత్వమువారున్ను, హైద్రాబాదు ప్రభుత్వమువారున్ను పరిపూర్ణ సంపన్నమై యున్నది. యీ సంగభద్రా రిజర్వాయరు యొక్క నీటి ప్రమాణము 120 వందల కోట్ల ఘన అడుగులు. ప్రస్తుతం అమలులోనున్న మెట్టూరు రిజర్వాయరుయొక్క ప్రమాణము 93 వందల కోట్ల ఘన అడుగులు. తుంగభద్రా ప్రాజెక్టులో మన మద్రాసు ప్రభుత్వము క్రింద 3 లక్షల యకరములున్నవి, యింతకంటె కొంచెము యెక్కువగా నైజాము ప్రభుత్వములోను. పెట్టసస్యములు సాగుకొనగలవు. యీ ప్రాజెక్టునకు ఏర్పరచిన రెండు పెద్దకాల్వలలోను మద్రాసు ప్రాంతమునకు పోవు కాల్వపొడవు 210 మైళ్లు. హైద్రాబాదు ప్రాంతములకు పోవు కాల్వ 165 1/2 మైళ్లు. యీ ప్రాజెక్టు నిర్మాణమునకు దాదాపు 10 కోట్ల రూపాయిలు ఖర్చగును. పూర్తి అగుటకు రమారమి 8 సంవత్సరములు పట్టును.

ప్రస్తుతము మనము కృష్ణానది యొక్క మూమాలు వరదనీటిలో నూటికి 8 పాళ్లు మాత్రమే వుపయోగపడుచుకో గలుగుచున్నాము. మిగిలిన 92 పాళ్లు సముద్రమునకు వృథాగాపోవుచున్నది. కావేరి నదివలె యీమన భాగములందు ఆనకట్టులు కట్టి నీరు నిలువచేసి, సాగునకు వుపయోగపరచే యేర్పాట్లు యీ కృష్ణానదికి లేవు. కాని, తుంగభద్రా ప్రాజెక్టు నిర్మాణమువలన కృష్ణానదిలోని నీరు నూటికి 12 భాగమువరకు వుపయోగపడగలదు. ఇంకను కృష్ణానదిలోని వరదనీటిని ఎక్కువ సాగుబడికి ఉపయోగపడుచుకొనుటకు మార్గములు గలవు. అవి ఏవనగా భైజవాడవద్ద నున్న కృష్ణానది ఆనకట్టుకు 60 మైళ్లకు ఎగువను పులిచింతల గ్రామమువద్ద నొక రిజర్వాయరును నిర్మించినచో నేటివఱకు కృష్ణానది నీటివలన సాగు అగుచున్న 10 లక్షల యకరములకు తోడు, మరి 6 లక్షల యకరములు గుంటూరు జిల్లా మెరక భూములు సాగునకు తేవచ్చును.

ఆ విధముగానే గోదావరి నదిలోని నీరు నూటికి 7 పాళ్లు వ్యవసాయపంటలకు వుపయోగ పడుచుండగా యీనది కంటె చాలా చిన్నదైన కావేరినది నీరు నూటికి 70 పాళ్లు వుపయోగపడుచుండుట చాలా ఆశ్చర్యమైన విషయము. కావేరి నది నీటివలన 14 1/2 లక్షల యకరముల భూమి పల్లపు వరిపంట సాగు అగుచుండగా యీనదికంటె ఏడురెట్లు పెద్దదైన గోదావరి నీటివలన 9 లక్షల యకరములు ప్రథమ పంటయున్ను, 3 లక్షల యకర

6-వ పేజీ చూడుడు

భారత - సింహళ సంబంధములు

[శ్రీ పండిట్ జవహరలాల్ నెహ్రూ]

ఇండియాకున్ను లంకకున్ను చాలా సన్నిహిత సంబంధము ఉంది. భవిష్యత్తులో ఈ రెండు దేశాలున్ను రాజకీయముగానూ యింకా యితరముగానూ కలిసిఉండవలెను. ఇందుకు ఇండియా అంత ముఖ్యముగా తలచక పోవచ్చును. లంకలేకుండానే ఇండియా పెద్ద బలవంతమయిన ప్రజాస్వామికముకావచ్చును. అయితే ఇండియాతో లంకకు సంబంధము ఉండవలసి లంకకు చాలా అవసరము. ఇంతకాలమున్నూ నేను యీ విధముగా అనుకొంటున్నాను. అయితే యీ సన్నిహిత సంబంధాన్ని యభేద్యముగా లంక వారే ప్రకటించవలెను అని నేను స్పష్టముగా తెలియజేస్తున్నాను.

జాతి విషయములోనూ,సంప్రదాయాలలోనూ, భాషలోనూ,లంక హిందూదేశములో ఒక రాష్ట్రముగా ఉంటుంది. రాజకీయార్థిక కారణాలవల్ల వీటినన్నిటినీ తోసి రాజనవచ్చును. నిజానికి యీ రాజకీయార్థిక కారణాలవల్లనే తప్పకుండా ఏకము కావలసిఉంది. లంక వ్యాపారానికి ఎక్కువగా భారతదేశము మీద ఆధారపడవలసిన అవసరముఉంది. ఇందుకు ఇంకొక తావుకు పోయేట్లయితే నిలుకుఉండదు. అనేక చిక్కులకున్ను ఆస్కారము అవుతుంది.

హిందూదేశము త్వరలోనే స్వతంత్ర దేశము అవుతుంది. అప్పుడు పారిశ్రామికముగానూ యింకా యితర విధములుగానూ పేగుగుగా అభివృద్ధిఅవుతుంది. ఆసియాఖండ దక్షిణభాగముతోనూ ఆగ్నేయ భాగముతోనూ వ్యాపారము చేయడమున్ను ఆయాభాగాలను సంరక్షించవలసిన భారమున్ను ఇండియామీద పడుతుంది. ప్రపంచములో నాల్గుమూలలకున్ను ఒడంబడికలు జరుగవలసి నేను ఆశిస్తున్నాను. అప్పుడు ఆసియాలో దక్షిణాసియాన్న దేశాలున్ను ఆగ్నేయభాగములోఉన్న దేశాలున్ను ఏకముకాక తప్పదు.

ఇట్లు గనుక జరగేట్లయితే లంక ఇండియాతో చేరకతప్పదు. ఇండియన్ ఫెడరేషన్‌లో ఒక భాగము అవుతుంది. ఏమయినప్పటికిన్ని నిలోను ఒంటరిగా ఉండడానికి వీలులేదు. భవిష్యత్ప్రపంచములో అది ఒంటరిగా ఉండే అవకాశములేదు. ఏ పెద్ద దేశాలతోనయినా చేరవలసి ఉంటుంది. ఇండియన్ ఫెడరేషన్‌లో కాకుండా మరి ఏదేశముతో చేరడానికి సాధ్యమవుతుంది. ఇంగ్లాండుతో చేరడము లాభదాయకముకాదు. హాంఖనీయమూ కాదు. సాధ్యమున్నూ కాదు.

ఇండియన్ ఫెడరేషనులో చేరినందువల్ల లంక స్వాతంత్ర్యమునకు ఏ భంగమున్నూ ఉండదు. అయితే డిఫెన్సుకు ఇండియామీద ఆధారపడవలసి వస్తుంది. ఫెడరల్ ప్రభుత్వములో చేరిన పాలిత దేశాలకున్నూ అదే ప్రభుత్వములో ఐచ్ఛికముగా చేరిన పాలిత దేశాలకున్నూ కొన్ని కనిష్టవిధులు ఉండవలెనని నేను అనుకొంటున్నాను. ఈ విధముగా ఉండేట్లయితే అన్ని ప్రాంతాలవారికిన్నీ ఎక్కువ బాంధవ్యము ఏర్పడుతుంది. బలయుతమైన ప్రభుత్వము కేంద్రములో ఉండడానికిన్ని సాధ్యము అవుతుంది. ఆ యా రాష్ట్రాలకు ఎక్కువ స్వాతంత్ర్యమున్ను సమకూరుతుంది. అయితే అది అంతా ఆ యా రాష్ట్రాల యిష్టాన్ని బట్టి ఉంటుంది.

ఇప్పుడు లంకకున్ను ఇండియాకున్ను విరుద్ధ భావానికి నేను విచారపడుతున్నాను. అయితే దీనిని అంతగా పాటించవలసిన అవసరమున్ను లేదనుకొంటున్నాను. ఇది పైపై విరోధము అని కూడా అనుకొంటున్నాను. ఈ విషయములో ఉభయపక్షాలలోనూ రోషము ఉండవచ్చును. సంకుచిత దృష్టి ఎంతసేపటికిన్నీ ఆ రోజు విషయాలనే పరికిస్తుంది. లేపటి విషయాలను మరచిపోతుంది. లంకలోఉన్న ఇండియనులు కొంత మంది ప్రత్యేక రక్షణలనూ ప్రత్యేక ప్రాతినిధ్యాన్ని కోరినారు. వారు తెలివిఅయిన పని చేసినారని నేను అనుకొంటున్నాను. లంక సర్వస్వాతంత్ర్యాన్ని ఆశించుటములో వారికి ఏవిధమయిన బాధరికముతోనూ నిమిత్తములేదు. లంకలో కొంతమంది వాయకులు తెలివితక్కువచేసినారని కూడా అనుకొంటున్నాను. అక్కడ నివసిస్తున్న హిందువుల ప్రాథమిక హక్కులనే కాచన్నారు. తమకన్నా తక్కువవారిగా భావిస్తున్నారు. హిందువులకు ఏదేశములో నయినా సరే పరిపూర్ణ ప్రవృత్తి లేకుండా ఉండడానికి హిందూదేశము ఎంత మాత్రమున్నూ అంగీకరించదు.

తులం రు 60 లకు అమ్మినగూడ

యీ మందు చౌకయే

"మహాశక్తిదాత"యొక్క అద్భుతశక్తి.

కాంగ్రెసుయొక్క సిఫార్సులు.

"బాధపడితులైనవారి కందరికి దీనిని సిఫార్సు చేయవలసినదిగా పాఠకులను కోరుచున్నాము." —కాంగ్రెస్ (దినపత్రిక), డెల్హీ.

సరా:—యీక్రింది వ్యాసమునుగురించిగాని లేక దానిలో ప్రకటించిన యోగ్యతాపత్రములయొక్క సత్యాసత్యముల గురించి గాని యెవరికైన సందేహమున్నయెడల నారు మహాజహాన్‌పూర్‌లోని మా ప్రధానకార్యస్థానమునకువిచ్చేసి అన్నివిషయములలోను సందేహనివృత్తి జేసుకొనవలెను.

(అడ్వర్ టైజర్)

కొలదికాలముక్రిందట పండిట్ శాకూర్ దత్ శర్మ వైద్యభూషణునకు, భవాల్‌పూర్ నవాబుయొక్క మామగారగు ఖలీఫాహుయత్ మొహమ్మద్ ఖాన్ గారికిని జరిగిన సంభాషణను "దేశ ఉపకారిణి," యిటీవల ప్రకటించినది.ఒక ముసలివొల్లవాడు క్షయల్లాతి కొండలయందు వసించు మహాత్మ రత్నగిరి తనకు ప్రసాదించిన ఔషధమును పొరబాటున ఒకసారి పుచ్చుకొనెనయియు, దానిఫలితంగా అతడు మూడు వివాహములను చేసుకొనెనయియు ఖాన్ గారు శర్మాజీతో చెప్పెనట. శర్మాజీ ఆ మహాత్ముని దర్శించి సదరు ఔషధముయొక్క ప్రక్రియను తెల్సుకొనగల్గెను. మేముకూడ యీ ఔషధమును ఆ ప్రక్రియ ప్రకారమే తయారుచేసి, నిరాశజెందిన పేలకొలది వ్యాధిగ్రస్థులకు వాడితిమి.

దానిని వాడినవారు తమకు రెండుదినములలోనే సత్తువ, ఆరోగ్యము చేకూరినదని తెలియపర్చిరి. ఇంద్రియనష్టము, నపుంసకత్వము, పాలిపోవుట,ఆకలి లేకపోవుట,ఉబ్బసము, దగ్గు, కంటిపార, రొమ్ముపడిశము, లివర్ అండ్ స్ప్లీన్ వ్యాధులు, అతిమూత్రము వగైరాలున్నూ, స్త్రీల ల్యుకోరియా వ్యాధికిన్ని రామబాణంవలె పనిచేయును.

పి. ఆర్. జే. యస్. ఏ. ఎం. బి. యస్. యి., సూపరింటెండెంటు, పెరియార్ డాం జాన్ విల్లా(మద్రాసు)మహాశక్తిదాత వాడుటవల్ల నాటుమందులలో తనకుగల అపనమ్మకము పోయినదని, తూకము 12 పౌలీలు హెచ్చెనని యు తెలిపిరి. రంగూన్‌లోని కే. కే. దత్తగారికి చిరకాలముగానున్న మూలవ్యాధి పోయెను. భోపాల్, రాబర్టు, బాల్టాకండ్, యీ ఔషధము మరణించుచున్నయొకని ప్రాణమును కాపాడెనని తెలిపిరి. బరేలియందలి ఆర్. యస్. గారికి అతిమూత్రవ్యాధి నిమ్మళించెను. ఆఫ్రికాలోని ఆర్. యస్. నందస్ గారు ప్రపంచమున దీనితో సమానమైన ఔషధములేదని వ్రాసిరి.

పైవారుగాక, కాశ్మీర్ యెస్కుగవర్నరు, కే. బి. పి. హెచ్. కుషిమహమ్మద్, రాజా బహదూర్ ఆఫ్ కాలింపూరి స్టేట్, మొదలగువారు మహాశక్తిదాతను వేనోళ్ళపొగడియున్నారు. దాని ప్రక్రియ మా పేరుతో ఇండియా గవర్నమెంటువద్ద రిజిస్టరుకాబడియున్నది.

తయారుచేయు విధానము—20 గంటల స్వచ్ఛమైన ఉక్కుపాత్రి, 1 గంటల స్వచ్ఛమైన నెల్లనాళ్ళి, 1 1/2 మాసా భీమసేని కర్పూరము ఘృతకుమారి రసంలో కల్పి నూరి కేశర్ల పిప్పళ్లతో పుటము వెయ్యవలెను. దానిని ఒకసులం పూరణాళ వక్కు, 1 1/2 మాసా భీమసేని కర్పూరముతో కల్పి నూరి మరల పైవలెనే పుటము వేయవలెను. మూడవసారి ఒకతులము శుద్ధిచేసిన పాదరసము, 1 1/2 భీమసేని కర్పూరము, మాసాచ్చేసి నూరి నాల్గవసారి ఒకతులం స్వచ్ఛమైన గంధకామ్లసారం, 1 1/2 కర్పూర్ భీమసేని, మాసాచ్చేసి పుటము వేయవలెను. మరల పైనాల్గుపిళ్లములు తీసికి నాల్గేసిసార్లు చేయవలెను. అనగా మందును మొత్తము 16 సార్లు పుటము పెట్టవలెను. దానిని ఎండబెట్టి, తరికి సరి "ఇంద్రబాధు" చేర్చి, ఒక ఇనుప పేనుపు మీద కాల్చి, "ఇంద్రబాధు" మసిని తీసివేసి, మందును మెత్తగానూరి, తర్వాత ఒకకుండలో పెట్టి భూమిలో లోతుగా పాతిపెట్టి నాల్గు మాసము లుంచిన పెనుక తీసి ఉదయం 1/2 రతి, సాయంత్రం 1/2 రతి చొప్పున ఔషధమును రోగమునకు తగిన రీతిగా 40 దినములు సేవింపవలెను. ఇతర వివరములు తెలిసికొనగోరువారు రు 0-1-6 పోస్టు బిళ్లలు పంపుడు 80 మోతాదులు (40 రోజులకు) రు 6-14-0 (వ్యాకింగు పోస్టేజి చేర్చి). విదేశములనుండి తెప్పించుకొనువారు అర్డరుతోపాటు 12 షిల్లింగులు మనియార్డరు ద్వారా గాని, లేక పోస్టల్ అర్డరు ద్వారాగాని పంపవలెను

The Manager,
Shyam Chakra Karyalaya (Regd).
No. 407, Cawnpore (U. P)
H, O, Shahjahanpur.

Our Agents:—

1. Mr. Raghubir Singh, Sri Guru Nanak Aushadhalaya, Dashasmed Ghat, Benares City.
2. Pt. Nathu Ram Sharma, Maharishi Ayurvedic Karyalaya, Khan Baoli, Delhi.
3. Mr. C. J. Madappat, Roman Catholic Church, Pappinisseri, (P. O.) N. Malabar (S. I)

మా ఔషధము పోలిన యితర నకలు మందులకు మోసపోకుడు.

జాబులు యింగ్లీషులో వ్రాయుడు

12 విలువైన వస్తువులు రు5



ప్రతివానికి ఈ నలుగైన 12 వస్తువులు రు 5 లకు లభించును. (1) 500 అడుగుల పోకెట్ టార్చిలైట్ (2) లిటిల్ సేఫ్టికేజరు బ్లేడ్ (3) పెంసిల్ (4) బూట్ పాలిష్ బ్రష్(5) డబ్బు సంచి (6) వర్షుసుండీలు 4 (7) సువాసన పుష్పరాజ నూనెసీసా (8) సువాసన పామాలివ్ సబ్బు (9) బ్యూటీస్నోకీసా (10) టాయిలెట్ పౌడరు (11)పిటోస్టోరిసా (12)నెయిల్(గోరు) పాలిష్. ప్యాకింగు, పోస్టేజి రు. 1-4-0.Correspondence in English.

BRITANNIA STORE,
103, Hari Ghosh Street, Calcutta.

ఇండియన్ బ్యాంక్ లి.

హెడ్ఆఫీసు:
"ఇండియన్ బ్యాంక్ బిల్డింగ్సు"
నార్త్‌బీచిరోడ్, మదరాసు.

లోకల్ ఆఫీసులు:
యెస్ప్లనేడ్, ట్రిప్లికేన్, మైలాపూరు, త్యాగరాయనగర్, మౌంటురోడ్డు, పరశువాకం.
బొంబాయిలోను, మద్రాసు ప్రెసిడెన్సీలో అన్ని ముఖ్యమైనస్థలాల్లో బ్రాంచీలు సబ్‌ఆఫీసులు కలవు.

జారీచేసి, చందా వేయబడిన

మూలధనము రు.	60,00,000
చెల్లించినమూలధనము ..	33,66,622
రిజర్వుఫండు ..	35,00,000
30-6-45 తేదికి డిపాజిట్లు	12 3/4 కోట్లు

అన్నిరకముల బ్యాంకింగు వ్యాపారము చేయబడును

వివరములకు బ్యాంకు యే ఆఫీసునైనప్రాని తెలిసికొనవచ్చును.

ఎన్. గోపాల అయ్యర్,
సెక్రటరి.

B.N. 101.





OIL EXPELLERS
&
OIL GHANIES

SUGAR MILLS
COTTON MILLS
JUTE MILLS
MACHINERY & PARTS

COLLIERIES EQUIPMENT

"Anything" in Iron & Steel

Enquire of :

JAS ALEXANDER & Co. Ltd.,
STRUCTURAL ENGINEERS
IRON & BRASS FOUNDERS,
WELDERS, GALVANIZERS, ETC.
15, WATGUNGE ST., KIDDERPORE, CALCUTTA.

శావలెను

వైజాగుజిల్లాలో యెస్టేటులో పని చేయుటకుగాను గవర్నమెంటులో, నూతనముగా పించను పుచ్చుకుంటూ యున్న వ్యవసాయ డిపార్టుమెంటులో పనిచేసిన వాళ్లు హోదాలోనూ సాట్టులోనూ చేసిన కానిస్టేబులూను వృద్ధుగాయుండి నమ్మకముగా పనిచేసే వృద్ధుడు నన్నవారు 15-11-45 తేదీ నక్కు అప్లికేషను పంపుకొనవచ్చును. వచ్చినవాళ్లకు పించను ఎంత వచ్చునో ఆ జీతం యివ్వబడును. నివసించుటకు పూరియిల్లు యివ్వబడును.

బాక్సు నెం. 1263,
C/o ఆంధ్రపత్రిక, మద్రాసు.

బహిరంగ వేలం

కర్నూలు జిల్లా శిరివెళ్ల తాలూకా గోసుపాడు గ్రామములో పూర్వము కన్యకాపరమేశ్వరి బిన్నింగు అండు షెల్లింగు ఫ్యాక్టరీ ఉండిన నెం. 399 యం 2- సెంట్లు 50; ఇందులో ఉండు కాంపౌండు గోడలు, బిల్డింగుగోడలు, వరండాలు, పైకప్పులతో ఉండు రెండు రూములు యావస్తు చేరి ఈ క్రింది వారిచే 1-11-1945 మధ్యాహ్నము 12 గంటలకు గోసుపాడు గ్రామములో బహిరంగముగా ఏలము వేయబడును. కొనదలచువారు ఏలము పరత్తులకులోబడి కొనవచ్చును.

వి. కృష్ణప్ప అండ్ సన్సు,
కడప.

గవర్నమెంటు రిజిస్టర్డు.
మెస్ట్రియేషన్ "రుతుప్రవృత్తిని" 3/-
ఆగిపోయిన బహిష్టుగాని 4/5 మాసముల గర్భములోగాని తిరిగి బహిష్టు కలిగించును.
సంతాన నిరోధిని
"వర్షతి" కోరినమేరకు నిరపాయంగా సంతానం నిరోధించును. కార్యక్రమం రు 4-8, తాత్కాలికం రు 2.
మెదడు, నరములకు
విగరిన్ (అంగారంతో) రు. 3/-
దాంపత్య శక్తి తగ్గుట, జ్ఞాపకశక్తి తగ్గుట, గుండె బలహీనత, నరములలో శక్తితగ్గుట మొదలైనవాటిని గుణపరచి ప్రాణశక్తిని పుష్టిపరచును. జీవితసౌఖ్యము హాయిగా అనుభవించునట్లు చేయును.
హైడ్రోసెలి "వ్యతిహరర్రైలము" రు. 2/8.
బుడకు నొప్పిని పోగొట్టి వాపులు స్థితికి చెత్తును, వి.పి. అ. 12. ప్రత్యేకంగా మందులు తయారుచేయుటకు వ్యాధి లక్షణములను వివరముగా తెలుపుడు.
Kaviraj R. CHAKRAVORTY,
Ayurveda Sastri (F. I.)
BHOWANIPUR, CALCUTTA.
స్థానికులు:—అప్పా అండ్ కో., 286. చైనాబజార్ రోడ్, మెస్సర్స్ నేడ్, మదరాసు.
Grey & Co., Allahabad.

ఆటోమాటిక్ పిస్టల్ (ఆత్మరక్షణకు)



ఒకసారి ఆరు గుండ్లను ప్రేల్చును. దొంగలు, క్రూర మృగముల బారి నుండి తప్పించుకొనవచ్చును. లైసెన్సు అవసరంలేదు. గుండ్లతో ఖరీదు రు 8 బు. మందిరకము రు 12/-. పోస్టేజి ప్యాకింగు రు. 1/4/-. ప్రతి ఆర్డరుతోను ఒక బొమ్మ చేతి గడియారం ఉచితం. డబ్బులు యింగ్లీషులో వ్రాయుడు.
CALCUTTA WATCH CO. (Sec 396)
Post Box No. 12203, Calcutta.

కాశ్మీర్
అన్నివిధములగు దగ్గులకు అమోఘమైనది. అన్ని డోస్ల డొరకును. పీపా రు 2.
గిరిజా ఔ కో,
పి. బి. 29. రాజమండ్రి.

ఉచితము! ఉచితము!
సులభసాధ్యమగు ఆరోగ్యానికి, సుఖజీవితానికి, ఉత్తమ సంతానప్రాప్తికి, దాంపత్య జీవితమునకు అమూల్యమగు మీ జీవితము సుఖమగా సుందరమగు దారిమీద పుస్తకము "దాంపత్య విజ్ఞానం" ఉచితము.
మదనమంజరీ ఫార్మసీ,
184, చైనాబజారురోడ్డు, మద్రాసు.

బలహీనత
జెందిన
నరములకు
ఎనర్గన్
క్రొత్త టానిక్కు-
ఇందులో గ్లిసరోఫాస్ఫేట్సు, లోహము, స్ట్రికనైన్, విటమిన్ 'బి' కాంప్లెక్సు, లెసిథిన్ చేరియున్నవి.

ప్రతి దుంపకు ఒక్కొక్కటిగను కొనదగును.
బెంగాల్ కెమికల్
మద్రాసు ఏజంట్లు:
ఎస్. బేశాయ్ గౌండర్ అండ్ కో.,
41. బందరువీధి.



ఒరు లేయవి యొనరించిన, నరవర యధ్రియము తన మనంబున కగు, దా నొరులకు నవి సేయకునికి. పరాయణము పరమధర్మపథములెల్లన్ (మహాభారతము.)

1945-వ సం॥ అక్టోబరునెల 14-వ తేది ఆదివారము

"గడియారాల చిద్దుబాటు"

భారత ప్రభుత్వం ఆదేశానుసారము ఈ రోజు రాత్రి రెండు గంటలప్పుడు దేశంలోని గడియారములు యావత్తూ ఒక గంట వెనక్కునడుస్తవి.

అగస్టు 31, 1942 వ సంవత్సరము అర్ధరాత్రిన దేశములోని గడియారములు అన్నీ ఒక గంటముందుకు సాగినవి. ఒకేదఫా గడియారములు పన్నెండూ, ఒంటిగంటా కొట్టినవి!

ఒక్క బొంబాయి కార్పొరేషను మాత్రము ఈ "ప్రకృతి విరుద్ధ పద్ధతి"ని అనుసరింపలేదు. దేశం యావత్తూ 'కొత్త' టైమును అనుసరించినా, ఆ సంస్థ మాత్రం ఆ 'పాతటైము'కే అంటిపట్టుకు ఉన్నది.

ఈ కొత్త టయిమువల్ల ప్రభుత్వమునకు కలిగిన ప్రయోజనములు ఏమైనా, ప్రజలకు మాత్రం చాలా ఇబ్బంది కలిగింది.

సంగరాష్ట్రప్రభుత్వము మాత్రము "కొత్తటయిము"కే కట్టుబడి ఉండ నిశ్చయించుకొనినది. బొంబయి రాష్ట్రమునకు వెనుకటి మార్పువల్లగాని, ఈ మార్పువల్లగాని కలిగిన ప్రయోజనము అత్యల్పమట.

యుద్ధం ముగిసిపోయింది కనుక, మార్పు అవసరము తీరిపోయింది కనుక, వెనుకటి పద్ధతినే అనుసరించడానికి ప్రభుత్వం నిశ్చయించుకొనినది.

అంటే 14 వ తేదీ రాత్రి రెండుగంటలు అయినప్పుడు గడియారమును ఒక గంట వెనక్కు మారుస్తారు.

"గడియారాలను వెనక్కు తిప్పడం" అంటే ప్రతీపచర్యగా భావించుతూ వచ్చినారు. హిట్లరు అధికారములోనికి వచ్చినా జీ పద్ధతుల అమలు జరిపినప్పుడు "జర్మనీ గడియారమును వెనక్కు తిప్పినది." అన్నారు.

కాలచక్రమును వెనక్కు తిప్పడములో బ్రిటిషువారున్నూ ఏ ఇతర దేశములకున్నూ తీసిపోరని కూడా ఋజువు అయినది. ముందుకు తిప్పడము అభ్యుదయ సూచకముగా కన్పించలేదు; అప్పటి స్థితి గతుల ననుసరించలేదు. కాని ఇప్పుడు వెనక్కు తిప్పడముమాత్రము ఎంతో సమయోచితముగా ఉన్నది. అన్నీ ఒకే స్థాయిలో సాగడానికి వీలైనది.

గాంధిజీ యంత్రయుగమును విమర్శించి, కుటీరపరిశ్రమల ప్రోత్సహించినప్పుడున్నూ పాశ్చాత్యులు ఇదే సామ్యమును వాడినారు. గాంధీయ ఆర్థిక పద్ధతి పరిజ్ఞాన లోపమే ఇందుకు కారణము.

పై విమర్శల చేసినవారే ఈ రోజు గడియారములను వెనక్కు తిప్పుతూ ఉన్నారు. యుద్ధం ముగిసిపోయి, అవసరం తీరిపోయింది గనుక "స్టేటస్కో" ఏర్పాటు చేయదలచినారు!

ఇతరత్రా వా కనుసరించుచున్న విధానమునకు అనుగుణముగానే ఉన్నది ఈ చర్యకూడా.

ఈ విధంగా అసలు విషయమును తెలిపివేసినందుకు అధికారులు అభినందనీయులు.

యుద్ధావసరములు తీరిపోయినవి గనుక, "అరువు కవులు" పద్ధతితోబాటు ఉపయోగకరమైన, అనేక ఇతర ఏర్పాటులున్నూ అదృశ్యమైనవి. ఈ పరిణామము, యుద్ధముగింపు దశలో బ్రిటిషు ప్రధాని చర్చిలు గావించిన ప్రకటనమును అనుసరించే ఉన్నది. క్రమంగా యుద్ధ లక్ష్యాల స్వభావము తగ్గిపోతూఉందని సంవత్సరము కిందటనే చర్చిల్ అసందిగ్ధంగా ప్రకటించినాడు.

'యథాస్థితి'-స్టేటస్కో-ను ఏర్పాటుచేయడానికే ఈ ఆరు సంవత్సరములూ బ్రిటిషు రాజ్యములు యుద్ధము చేసినవని ప్రాచ్యఖండమునందలి ఇటీవలి సంఘటనలు స్పష్టము చేసినవి.

వాటిని అనుసరించే ఇండియా ప్రభుత్వమున్నూ నడుచుకుంటున్నది. 1942 క్రిప్స్ ప్రతిపాదనలనే 1945 లో భారత దేశమునకు ప్రసాదింప సంకల్పించినారు. అదేవిధముగ 1942 ఆగస్టు 31 కి పూర్వము ఉన్న టయిమును తిరిగి అమలు జరుపుతూ ఉన్నారు.

యథాస్థితికి భిన్నం కలిగించే ఉద్దేశ్యము బ్రిటిషు ప్రభుత్వమునకు లేదు కనుక మరొక విధముగా జరుగుటకు వీలులేదు!

అయితే ఇతర విషయాలలోవలె గార "టయిము" మార్చివేయడములో ప్రభుత్వచర్యను భారతీయులు యావస్మందీ, హిందువులు, ముసల్మానులు, సిక్కులు, ఇతర అల్పసంఖ్యాకవర్గాలు, స్త్రీలు, పురుషులు యావస్మందీ హర్షిస్తారు. ఈ విషయములో ప్రభుత్వమునకు భారతీయుల అభిప్రాయము సంతృప్తి నివ్వవచ్చును.

1942 సెప్టెంబరు 1 వ తేదీన పోయిన ఒక గంటా ఈ 15 వ తేదీ జమ అవుతుంది. పోయినవి తిరిగి రావడానికి ఇది మొదలు కావచ్చు. ఇదే విధముగా అనతికాలంలోనే స్వాతంత్ర్యమున్నూ తిరిగి భారతీయులకు లభించితీరనూవచ్చు.

బొంబాయి నేషనలిస్టు ముస్లిం లక్ష్యాలు

కాంగ్రెసుతో సరిసమానము

బొంబాయి, అక్టోబరు 12: బొంబాయి మాజీమంత్రి యం. జె. నూరీ త్వరలో నేషనలిస్టు ముస్లిములను జమయత్ ఉల్ ఉలేమాలను సమావేశపరిచి రాబోయే ఎన్నికలకు పార్లమెంటరి బోర్డును ఏర్పాటు చేయడానికి పూనుకొన్నాడు. ఈ సందర్భములో నూరీ ఈ విధముగా చెప్పినాడు.

పాకిస్తాన్ సిద్ధాంతాన్ని ధిక్కరించడము నేషనలిస్టు ముసల్మానుల ప్రధానాశయము. ముసల్మాను ప్రయోజనాలకు పాకిస్తాను హానికరమని నేషనలిస్టు ముసల్మానులు విశ్వసిస్తున్నారు.

భారతదేశము సంపూర్ణ స్వతంత్రము కావలసిన్నూ అందుకుగాను నిరంతరమూ పోరాటము సాగించడము నేషనలిస్టు ముసల్మాను లక్ష్యము. విదేశీయులు భారతదేశమునుంచి తొలగిపోయినట్లయితే దేశములో ఉన్న చిక్కులన్నీ పరిష్కారము అయిపోతవి. అందుకోసము స్వాతంత్ర్య పోరాటము సాగించడానికి ముందుగా నేషనలిస్టు ముసల్మానులకు ఏ పరతులున్నూ అవసరము లేదు.

గాంధీజీ నాయకత్వము వహించి కాంగ్రెసు సంపూర్ణ స్వాతంత్ర్య లక్ష్యము అంగీకరించడానికి పూర్వమే నేషనలిస్టు ముస్లిములు సంపూర్ణస్వాతంత్ర్యము కోసము పోరాటము సాగించినారు. బ్రిటీషువారి అనుచరులుగా ఉంటూ గవర్నమెంటులో పెద్ద ఉద్యోగాలు సంపాదించడానికి తలపడిన ముసల్మానులే ముస్లింలీగువారయినారు. 1937 వ సంవత్సరములో ముస్లింలీగువారు డొమినియన్ ప్రతిపత్తిని అంగీకరించకుండా సంపూర్ణ స్వాతంత్ర్యము కావలెనని లక్నో సమావేశములో తీర్మానించిన విషయము వాస్తవమే. అయితే ముస్లింలీగులో ప్రధాననాయకులెవరున్నూ లక్ష్యాన్ని విశ్వసించలేదు. అందువల్లనే 1944 వ సంవత్సరములోనే జిన్నా "న్యూస్ క్రానికల్" పత్రికా ప్రతినిధితో మాట్లాడుతూ ఈజిప్టు యినాడు ఏ విధమయిన అధికారాన్ని అనుభవిస్తూ ఉందో ఇండియా కూడా ఆ విధముగా అయ్యేట్లయితే చాలునని చెప్పినాడు. అందువల్ల అసలు లక్ష్యాలలో నే ముస్లింలీగుకున్నూ నేషనలిస్టు ముసల్మానులకున్నూ కాంగ్రెసుకున్ను అభిప్రాయభేదముఉంది. స్వాతంత్ర్యము విషయములో నేషనలిస్టు ముసల్మానులకున్నూ లక్ష్యము ఒక్కటే. అట్లా అయినప్పుడు నేషనలిస్టు ముస్లిములు కాంగ్రెసు టిక్కట్టుతో యెందుకు యెన్నికలలో పాల్గొనరాదని ప్రశ్నించవచ్చును. అయితే నేషనలిస్టుముస్లిములు జయిళ్లలో ఉంటూ ఉన్న సమయమున విరోధివర్గమువారి ప్రచారము వల్ల కాంగ్రెసుకు పరమాపకారము జరిగింది. అందువల్ల కాంగ్రెసు టిక్కట్టుతో ఎన్నికలలో పాల్గొనడము కన్నా నేషనలిస్టు ముస్లిములు స్వయముగా యెన్నికలలో పోరాడడమే యోగ్యమనిపించింది. ఎన్నికక్షేత్రాలలో నేషనలిస్టు ముస్లిములు కాంగ్రెసుతో సమానాధికారముతో పాల్గొంటారు. అందుకు కాంగ్రెసువారు వారిచేతనయిన సాయమంతా చేస్తారు. బొంబాయి రాష్ట్రములో యెన్నికల కోసము నేషనలిస్టు ముస్లిములు తీవ్రముగా పనిచేస్తారు.

పోలవరం ప్రాజెక్టు

(1-వ పేజీ తరువాయి)

మనుగాని రాయి తగలదు. రాయి తగిలే వరకు త్రవ్వి, దానిపై పునాదులు వేయాలి. అంతలోతు నీటిలో త్రవ్వే యంత్రాలు (కెయిసాన్సు) తెప్పించాలనుకున్నారు. వాటి నుపయోగించే టప్పుడు గాలిలేక, "కెజాసుజబ్బు" వచ్చే అవకాశాలు గలవు.

డామ్ కట్టుటకు రూ 33 కోట్లు, ప్రాజక్టంతకు 63.8 కోట్లు అంచనా వేయబడెను. దీనివలన శిస్తుల రాబడి సుమారు సాలినా 2.7 కోట్లు నికరాదాయం.

కాల్వలు

రిజర్వాయరునుండి కాల్వలు అటు విశాఖపట్నం హార్బరువరకును, యిటు కృష్ణనదివరకును, తరువాత కృష్ణదాటి, గుంటూరు జిల్లాలో 3,00,000 ఎకరాల మెరకప్రాంతాలకు ఉత్తర భాగంనుండి చిన్నగంజాం రైల్వేస్టేషనువరకుపోయి, యీమధ్య ప్రాంతం భూములన్నింటికి నీరు యివ్వగలవు.

గుంటూరు జిల్లాలో మెరక ప్రాంతాల సాగునకు కృష్ణ కాలువ ప్రాజక్టు అదివరకు తలపెట్టబడెను. కాని తుంగభద్ర ప్రాజక్టు నిర్మాణం సాగుచున్నందున, దాని నీటి విభాగం జరిగినాక, కృష్ణకాలువ ప్రాజక్టునకు ఎంతనీరు మిగులునో తెలిసేవరకు, అది తలపెట్టవీలులేదు. పోలవరంప్రాజక్టు కృష్ణ ప్రాజక్టుయొక్క ప్రయోజనమును పెరిగేర్చగలదని ఎంచబడుచున్నది.

మదరాసు-ఒరిస్సా సరిహద్దు

సర్ టి. యస్. రావుగారి విచారణ ముగియుట

అంతర్జాతీయ న్యాయసూత్రం అమలు జరుపగోరుట

మదరాసు, అక్టోబరు 13: సర్ టి. యస్. రావుగారు మదరాసు - ఒరిస్సా సరిహద్దు విచారణ నిన్నను ముగించి నేడు ఉదయము విమానంలో ఢిల్లీకి బోయిరి. బహుశ నవంబరు మొదటివారంలో స్వయముగా ఆ స్థలం చూచివచ్చిన పిమ్మట గవర్నరు జనరలుగారికి తమ నివేదిక పంపెదరు.

నిన్నటి విచారణ సమయమున జయపురం దివాను శ్రీ సి. వి. రావుగారు హాజరయిరి.

ఒక రాష్ట్రంలోనుంచి మరొకరాష్ట్రం సృష్టించబడ్డప్పుడు, ఒక ప్రాంతాన్ని వదులుకున్న రాష్ట్రానికే సరిహద్దులో ఉండే నదిపై హక్కు ఉంటుందనీ, ఇది అంతర్జాతీయన్యాయమనీ, మద్రాసులోఉండే జయపూరును ఒరిస్సాకు ఇవ్వటంవల్ల ఈ న్యాయం ఈనదికి వర్తించి నదినియు శ్రీమంతాన్యాసుల శ్రీరామశాస్త్రిగారు, మద్రాసు ప్రభుత్వంతరఫున వాదం తెలిపారు.

సర్ రావుగారు, జయపూరును దత్తం చేసింది కేంద్ర ప్రభుత్వమనీ, మద్రాసువారు దత్తం చెయ్యలేదనీ, మద్రాసు ఊరికే సహాయ పడ్డదనీ అన్నారు.

రాజా అయ్యరుగారు వర్జీనియా సామ్యాన్ని చెబుతూ, వర్జీనియాకు మరొరాష్ట్రాని కీళగూ వచ్చినపుడు నది వర్జీనియాకే వదిలి వెయ్యబడిన కేసును వివరించారు.

ఆలీపురం లాఠీఛార్జి ఎంక్వయరీ

బెజవాడ, అక్టోబరు 12: ఆలీపురం జెయిల్లో వినాయక చతుర్థినాడు జరిగిన లాఠీఛార్జి విచారణకు ఆంధ్రకాంగ్రెసు కార్యవర్గమువారిచే నియమింపబడిన ఉపసంఘమువారు ఇవాళఉదయం ఇక్కడ సమావేశమై విడుదల అయిన కొందరు ఖయిదీలనుండి వాఙ్మూలాలు పుచ్చుకున్నారు.

గవర్నమెంటు ఆఫీసువేళ

అక్టోబరు 15 వ తేదీతో పాతటైము అమలులోకివచ్చినా ప్రభుత్వ కార్యాలయాల పనివేళలు నూరవని మద్రాసుప్రభుత్వంవారు తెలుపుతున్నారు.

అక్టోబరు 15 ప్రాతఃకాలం 2 గం॥ వాచీలన్ని ఒక గంట వెనుకకు మరల్చబడును. ప్రభుత్వ కచేరీలు ఉదయం 11 నుండి సాయంత్రం 5 గం॥ వరకు పని చేయును.

మదరాసు హైకోర్టు పనివేళ

మదరాసు హైకోర్టు న్యాయమూర్తులు 16 వ తేదీ నుంచి 10-45 గంట నుండి 1-45 గంటవరకూ 2-15 గంట మొదలు 4-30 గంటవరకూ కూర్చుని కేసులు విచారిస్తారు.

గోధుమలు

గోధుమలు నుండకొట్టునపుడు పిండి మరలన్నియు 10% వంతు తవుడు మిగిలియుండునట్లు నుండచేయాలని మదరాసు ప్రభుత్వంవారు ఉత్తరువుచేసిరి. ఈ వుత్తరువు రాష్ట్రమంతకు వర్తించును.

రయితులకు వ్యవసాయ విద్య

మదరాసు ప్రభుత్వంవారు తమ పరిశోధన కేంద్రాలయందు రయితులకు వ్యవసాయవిద్య నేర్పుటకు నిశ్చయించిరి.

ఒక్కొక్క కేంద్రంలో ఏడాదికి 15 చొ॥ న చేర్చుకొందురు. పదిరోజులు శిక్షణ యొసంగెదరు. క్రొత్త పనిముట్లు ఉపయోగించుట, ఎరువులు వాడుట మున్నగునవి నేర్పుదురు. జిల్లా ఆఫీసరులు వారిని ఎంచెదరు. వారికి దినమునకు రూ 21 అలవెన్సు యిత్తురు.

ఫీల్డు మెను, మేస్త్రీల ట్రెయినింగు ఇదివరకే ప్రారంభించిరి. దీనికి రూ 2,20,154 ఖర్చు.

సన్నరాష్ట్రంలో 17 జిల్లాలందు 61,590 ఎకరాల బంజరు క్రొత్తరులచే సున్నింపదగ్గది యున్నదని అంచనా వేయబడెను. ప్రస్తుతం రెండు క్రొత్తరులు తంజావూరు, కోయంబటూరు జిల్లాలందు పనిచేయుచున్నవి. ఇంకా మూడు కొన్నారు. అందొకటి అనకాపల్లి, వేరొకటి బళ్లారిలో నుంచబడును. ఇంకా 8 ట్రాక్టర్లు ప్రభుత్వంవారు కొనవున్నారు.

జాతీయ ముస్లిములు

జాతీయ ముస్లిములందరు ఎన్నికలందు పాల్గొనుటకై పార్లమెంటరీబోర్డు స్థాపింపక 15 తేదీ 6 గం. మదరాసు తవుజండు లైబ్రేరీవద్ద రటుకొండుగోటునందు సాయంకాలం 6 గం. సమావేశమగుదురని ముస్లిం మజ్లిసు కార్యదర్శి ప్రకటించెను.

పంచాయతీ బోర్డు

బాపట్లతాలూకా చేవూరు పంచాయతీ బోర్డు అధ్యక్షుని ప్రభుత్వంవారు తొలగించిరి.

జావా స్వాతంత్ర్య సమరం

లండను, అక్టోబరు 12: పైగా మనకు ఈశాన్య దిక్కున ఉన్న భూమధ్యరేఖ దగ్గర, అన్నాచెలి జాతీయవాదులకును ఫ్రెంచి సేనలకును ఇవ్వాళ ప్రొద్దున పెందలకడ నుంచి యుద్ధం ప్రారంభమైంది. ఇండోచైనాలో మిత్రసేనానాయకుడైన లార్డ్ మౌంట్ బాటెన్ జనరలు డాగ్లాస్ గ్రేసీ యొక్క ఉత్తరువుల ప్రకారం తెల్లవారుజామునే ఫ్రెంచి సేనలు ఆ ప్రదేశాన్ని ఆక్రమించ ప్రారంభించి నప్పటినుండి కూడా కాల్పుల చప్పుడు వినపించడం ప్రారంభించింది.

మిత్రసైనికులను జాతీయవాదులు కాల్చకూడదని జనరల్ గ్రేసీ హెచ్చరికచేసిన 12 గంటల లోగానే సంఘర్షణ ప్రారంభమైంది. పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జావా వెళ్ళదలచినట్లయితే డచ్చివారేమీ అడ్డుపెట్టరని నేడోక డచ్చి ప్రభుత్వోద్యోగి లండన్లో రాయిటర్‌తో అన్నాడు. కాని జావా ప్రస్తుతం మిత్రరాజ్యాల అధికారంలోనే ఉంది కాబట్టి జావాకు నెహ్రూ వెళ్లే విషయమై కూడా మిత్రరాజ్యాలే నిర్ణయించ వలసియుంటుందని డచ్చివారి అభిప్రాయము అని కూడా ఆ ఉద్యోగి అన్నాడు. జావాలో మిత్రసేనలకును, జపానువారికిని, జాతీయ వాదులకును క్రొట్లాటలు జరుగుతూనే ఉన్నై.

నిన్న ఒక బ్రిటిషు కాప్టెన్సు, ఒక బి. సి. డేను జాతీయ వాదులు చంపారు; వెంటనే భారత సైనికులు అక్కడి జన సమూహంమీద తుపాకులు కాల్చారు. అనంతరం సలభమైందని ఎలెర్టు చేశారు. బాండుంగ్‌లో ఉన్న జపాను వారి రహస్య పోలీసు కార్యాలయం మీద జాతీయవాదులు దాడి చెయ్యగా జపానువారు తుపాకులు కాల్చారు. జాతీయవాదులు నలుగురు మరణించారు, 6 గురు గాయపడ్డారు.

సంఘర్షణలు

బటేవియా, అక్టోబరు 11: (జవాలో) బటేవియా బాండుంగ్ మొదలైన ప్రదేశాలలో నిన్న ఇండోనీషియన్లకును డచ్చివారికిని అనేక సంఘర్షణలు జరిగినై. బాండుంగులో జపానువారికిని జాతీయవాదులకును మధ్య కూడా యుద్ధం జరుగుతున్నదని ఇక్కడికి వార్త వచ్చింది. గడచిన కొద్దిరోజుల్లో బటేవియాలో అనేకమంది యూరేషియన్లు డచ్చివారు అకస్మాత్తుగా మాయమై పోయారని తెలుస్తోంది. శాంతిస్థాపనలో మిత్ర అధికారులకు సాయంచేసిన ఇండోనీషియన్ పోలీసువారు కూడా జాతీయవాదుల చేతుల్లో గాయపడ్డారు.

బటేవియాలోని యుద్ధఖయిదీలపట్లను నిర్బంధితులపట్లను ఘాతుక కృత్యాలు సెరపిన జపాను ఉద్యోగులను ఎనిమిది మందిని మిత్ర మిలిటరీ అధికారులు అరెస్టుచేశారు. బిలాన్‌జార్గు నాయకుడైన కంపెట్టయి అనే యుద్ధనేరస్థుడు కూడా ఈ పట్టుబడిన ఎనిమిదిమందిలో ఒకడు.

నకలు జర్మను పాసుపోర్టులతో జపానువారికులు కొందరు సురబాయాలో గోపనంగా ఉంటూన్నారని కొన్ని డచ్చి వర్గాలనుంచి వార్తలు వస్తున్నై.

ఆర్జెంటైనా రాజకీయాలు

(అమెరికన్ అసోసియేటెడ్ ప్రెస్)

బ్యూనాస్ ఐర్స్, అక్టోబరు 12: ఆర్జెంటైనా ప్రభుత్వంలో బలిష్ఠుడైన వారిలో ఒకడైన కర్నల్ జాన్ డోమింగో పేరాన్ అనే అతనిని పదవినుంచి తీసివేశారు. ఈ విధంగా జాతీయనాయకత్వంలో నూర్పులు 1943, జూన్ 4 వ తేదీనుంచే, ప్రెసిడెంటు కాస్టిల్లు పదచ్యుతితోనే ప్రారంభమైనవి.

ఐతే, ఇతడు రాజకీయంగా అజ్ఞాతవాసంలో వున్నాడని చెప్పడానికి వీల్లేదు. రేడియోలో ప్రసంగించడానికి ప్రభుత్వం ఇతనికి అనుమతి ఇచ్చింది. వచ్చే ఏప్రిల్ మాసంలో జరిగే ఎన్నికలద్వారా తానే అధ్యక్షుడు కాగలనని ఇతడు విశ్వాసం. ఇతడు అధ్యక్ష ప్రచారం చేసుకోడానికి వీలుగా మంత్రివర్గంనుంచి తొలగించి పుంటారని కొందరి అభిప్రాయం.

ఆర్జెంటినా మంత్రివర్గం రాజీనామా

బ్యూనోస్ ఐర్స్, అక్టోబరు 12: దక్షిణ అమెరికాలోని ఆర్జెంటినా ప్రభుత్వపు మంత్రివర్గం రాజీనామా యిచ్చినది. ప్రధాన మంత్రి పౌరెల్ గారు తమ మంత్రివర్గము రద్దుచేశారు.

భూలాభాయి దేశాయిగారి స్థానానికి క్రొత్త అభ్యర్థి

అహమ్మదాబాదు, అక్టోబరు 12: భూలాభాయి దేశాయిగారు ఢిల్లీ అసెంబ్లీ సభలో అహమ్మదాబాదు నగరపు ఉత్తర జిల్లాలోని ముసల్మానీయేతర నియోజకవర్గం తరఫున పంబరుగా నుండిరి. ఈసారి ఎన్నికలకు ఆ నియోజకవర్గమువారు వారిస్థానానికి కాంగ్రెసు అభ్యర్థిగా బొంబాయి అసెంబ్లీ అధ్యక్షులుగా॥ జి. వి. మవ్లాంకరుగారు నిర్ణయింపబడిరి.

అం. కాం. కమిటీ

(1 వ పేజీ తరువాయి)

ర్మించారు. రెండుసేర్లు మాత్రం విట్టచివరకు నిశ్చయముగా తేలినవి. (1) శ్రీ వి. గంగరాజు (పశ్చిమ గోదావరి) (2) శ్రీ కే. యల్. నరసింహారావు (నెల్లూరు) శ్రీ కే. యల్. నరసింహారావుగారి ప్లీడరువృత్తి సన్నగుసు గవర్నమెంటువారు రద్దుచేసియున్నారు. అందువల్ల ఆయన ఢిల్లీ అసెంబ్లీకి ఎన్నుకోబడుటకు అనర్హుడని ఎన్నికనిబంధనలను తరచి చూచుటవల్ల తెలిసింది. కనుక శ్రీ వి. గంగరాజుగారిని కాంగ్రెస్ అభ్యర్థిగా నిర్ణయించారు.

మదరాసు భూస్వాముల నియోజకవర్గమునకు కాంగ్రెస్ అభ్యర్థిని నిర్ణయించవలసియున్నది. పశ్చిమకోస్తాలోనే ఎక్కువగా భూస్వాములున్నారు. కనుక యీ నియోజకవర్గమునకు కేరళ కాంగ్రెస్ కమిటీవారే తమ అభ్యర్థిని నిర్ణయించవలసి ఉంటారు. ఈ కారణంవల్ల శ్రీ పిఠాపురం మహారాజావారు మదరాసు భూస్వాముల నియోజకవర్గమునకు అభ్యర్థిగా నియమింపబడుటకు అవకాశం తక్కువగా కన్పించుచున్నది. ఏమైనప్పటికీ ఆయా కాంగ్రెస్ కమిటీల వారు తమ అభ్యర్థుల పేర్లను అఖిలభారత కాంగ్రెస్ పార్లమెంటరీ బోర్డుకు నివేదిస్తారు. వారి యిష్టమైనవారినే తుట్టతుదకు నిర్ణయిస్తారు.

చిత్తూరు అభ్యర్థి

(ట్రంకు ఫోనుద్వారా)

మదరాసు, అక్టోబరు 13: ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు కార్యవర్గసంఘం నేడు పెద్దవాడలో సమావేశమయి చిత్తూరు దత్తమండలాలనుండి కేంద్రశాసనసభకు అభ్యర్థిగ శ్రీ ఆనంతశయనం అయ్యంగారి అభ్యర్థిత్వమును మంజూరు చేసిరి.

శ్రీ అ. కాశేశ్వరరావుగారిని, అన్నె అంజయ్యగార్లను, ప. కృష్ణాజిల్లా కాంగ్రెసు తరఫున రాష్ట్రకాంగ్రెసు సంఘ సభ్యులుగకోఅప్పుచేసుకొనిరి. కాశేశ్వరరావుగారిని అ.భా. కాం. సంఘసభ్యులుగా గూడ చేర్చుకొందురు.

రాష్ట్రసంఘ సమావేశం

ఆంధ్రరాష్ట్రకాంగ్రెసు సంఘ సభ నేడుదయం, దుర్గాకళామందిరమున కడు వైభవముగ టి. ప్రకాశం పంతులుగారి అధ్యక్షతను ప్రారంభమయినది. ఇంచుమించు అందరుసభ్యులు హాజరయిరి. సుమారు 1500 ప్రేక్షకులు వచ్చిరి. శ్రీ బులుసు సాంబమూర్తిగారు గౌరవప్రేక్షకునిగ ఆహ్వానింపబడి వచ్చిరి.

ఖాళీపడినస్థలములలో కొత్తవారిని రాష్ట్రకాంగ్రెసుసంఘసభ్యులుగ చేర్చుకొనుటగూర్చి ముందుగ చర్చింపబడుచున్నది. చాల దీర్ఘమగు కార్యక్రమం గలదు. పలువురు సభ్యులు ప్రత్యేక తీర్మానాల నోటీసులు పంపియుండిరి. సభజరుగుచున్నది.

గతిసభ 1942 జూన్ 18 వ తేదీన అమలాపురంలో జరిగెను. తరువాత మరల నేడే రాష్ట్రసంఘం సమావేశమయినది.

తెన్నేటి విశ్వనాథంగారు ఎన్నికకు అర్హులు

ఢిల్లీ, అక్టోబరు 12: విశాఖపట్నంలోని మహారాణీపేటలో నివసించుచున్న శ్రీ తెన్నేటి విశ్వనాథంగారు ఢిల్లీ అసెంబ్లీకి ఎన్నుకోబడుటకు అర్హులనియు, వారికి యిదివరలో కలుగజేయబడిన అనర్హతను తొలగించవలసినదనియు ఇండియా ప్రభుత్వపు గెజెట్టు నేడు ప్రకటించుచున్నది.

సర్ విజయగారి ఎన్నికకు పోటీ లేదు

ఆగ్రా, అక్టోబరు 10: ఢిల్లీ అసెంబ్లీ సభకు సంయుక్తపరగణాల భూస్వాముల నియోజకవర్గము తరఫున ఎన్నుకోబడుటకై మహారాజకుమార్ ఆఫ్ విజయనగరం అభ్యర్థిగా నిలువబడుచున్నారు గనుక వారు పోటీలేకుండానే ఎన్నుకోబడవలెననే ఉద్దేశంతో రాజాబహదూర్ కుశపాల్ సింగుగారు తిరిగి యీసారి ఎన్నికలకు అభ్యర్థిగా ఉండదలచుకోలేదు. కుశపాల్ సింగుగారు సంయుక్తపరగణాల భూస్వాముల నియోజకవర్గమునకు ప్రస్తుతం ఢిల్లీ అసెంబ్లీలో మెంబరుగానున్నారు.

భారత కమ్యూనిస్టుల ఎన్నికల కార్యక్రమం

బొంబాయి, అక్టోబర్ 12: భారత కమ్యూనిస్టుల ఎన్నికల కార్యక్రమం ఇవ్వాళ ప్రకటితమైంది: కార్మిక నియోజకస్థానాలన్నిటికీ ఈ పార్టీవారు పోటీ చేస్తారు. రాష్ట్రీయ శాసనసభల ఎన్నికలలో తమకు పలుకుబడి ఉన్న ప్రాంతాల గ్రామ నియోజకస్థానాలకు పోటీ చేస్తారు. భారత శాసనసభ ఎన్నికలలో ఓటు చేసేవారు నూటికి ఒక్కరన్నా లేరు కనుక ఆ ఎన్నికలకు నిలవరు. తమ పార్టీ తరఫున ఎవరు ఎక్కడ పోటీచేస్తారో నవంబరు మొదటి వారంలో జరిగే కేంద్ర సంఘ సమావేశంలో నిర్ణయిస్తారు.

టబుల్ ఎండెడ్ స్పానర్లు
(రెంచ్ గ్రిప్ స్టీలు)
ఆరేపి క్లాస్సులు, రెండో క్లాస్"నుండి క్లాస్"కు
(అమెరికన్ సైజులు)
చిల్లర ధర ఒక సెట్టు రూ 7-8-0.
వ్యాపార వివరములకు క్రిందివారికి వ్రాయగోరెదము.
సింప్సన్ అండ్ కో, లిమిటెడ్.,
203, బ్రాంటన్ రోడు, మదరాసు.

మీ కండ్లను కాపాడుకోనుడు.
తోలియ కెమికల్సువారి
ఐరిట్
కండ్ల పొరలను హరించి వర్కాని దృష్టిని యిచ్చును. ప్రారంభదశలోనే వాడిన కూడా మంచిది. కంటినాడలు, సకలు, నీరుకారుట మొ॥ వాటికి శ్రేష్ఠమయినది. మామూలుగ కండ్లకు ఉపయోగించవచ్చును.
ఉత్తరములు ఆంగ్లేయములో వ్రాయవలెను.
వెల 2 గ్రాముల బుడ్డి రు 1-4-0
4 గ్రాముల బుడ్డి రు 2-0-0
Dr. MOHALANOVIS,
B. P. No. 10013, CALCUTTA.

ఎం. అండ్ ఎస్. ఎం. రైల్వే
చింతపండు సప్లయి
ఎం. అండ్ ఎస్. ఎం. రైల్వేకు 1945 నవంబరు మొదలు 1946 జనవరి వరకు మూడు గవర్నమెంటులు చింతపండు సప్లయి చేయుటకు టెండర్లు వేసిన టెండర్లు కోరబడుచున్నవి.
కావలసిన మొత్తము ప్రమాణము 6,000 ఇంపీరియల్ మణుగులు. సదరు మొత్తము పై మూడుమాసములమీద మాసము 1-కి 2,000 యింపీరియల్ మణుగులవంతున సమానముగా డెలివరీ చేయవలెను.
సప్లయిచేయు ఆఖరు దినము తెలిపిన సివిల్ డిస్ట్రిక్టుల నుండి మాత్రమే అయా మొత్తములకు వుండవలెను.

సివిల్ డిస్ట్రిక్టు	యింపీరియల్ మణుగులలో కావలసిన మొత్తము.		
	నవంబరు 45	డిసెంబరు 45	జనవరి 46
శేలం	1000	1000	1000
త్రిచినాపల్లి	1000	1000	1000

డెలివరీలు దినుక తెలిపిన లాట్లలో చేయవలెను. 1 వ లాటు 1,000 మణుగులు ప్రతి సివిల్ డిస్ట్రిక్టు నుండి 5-11-45 లోగా డెలివరీలు చేయవలెను. తరువాత మొత్తము డెలివరీల తేదీలు గెలుపొందిన టెండరు దారులకు దరిమిలా తెలియజేయబడును.
చింతపండు గ్రొత్తసీజనుదై వుండి, బాగా యెండినదిగానూ, పుడ్రముగానూ, గింజలు లేనిదిగానూ వుండవలెను. సప్లయి చేసిన చింతపండులో 2% కంటె యెక్కువ గింజలు వున్నయెడల అది అంగీకరింపబడదు. రాయపురం - వైల్వే స్టాకు డిపోకు ఎఫ్. ఓ. ఆర్. గా ఒక్కొక్క నికరం 82 పౌండ్లు గల యానాటికు ఆమ్మకము మన్న ప్యాకింగుఖర్చు చేర్చి, మూడు సెలలకున్న ఒకటేటు తెలియపరచవలెను. అంగీకారమునకు ఆఖరు 31-10-45 వరకు పెట్టియుంచవలెను.
చింతపండు కట్టలలో సప్లయి చేయవలెను. ఒక్కొక కట్టబరువు ఒక్కొక యింపీరియల్ మణుగు కంటె యెక్కువ వుండగూడదు. అంతకన్న యెక్కువ బరువు వున్నచి అంగీకరింపబడవు.
సప్లయి చేయబడు చింతపండు రకము మచ్చు 6 పౌనులకు లక్కువ కాకుండ, టెండరు యుగింపుతేదీకి లోపుగా దినుక సంతకముచేసినవారికి అందులాగున పంపవలెను. టెండర్లు 1945 అక్టోబరు 22-వ తేదీ సా॥ 3 గం॥ లకు ముగిరపబడును.
ధరావతు క్రింద రు 250/-లు మద్రాసు పార్కుటౌనులో ఎం. అండ్ ఎస్. ఎం. రైల్వే పేమాస్టర్ అండ్ క్యాషియర్‌వద్ద చెల్లించి సదరు రశీదును ప్రతి టెండరుతో జతపరిచి పంపవలెను. ఈ సొమ్ము తిరిగి వాపసు చేయబడును.
గెలుపొందిన టెండరుదారు, కంట్రాక్టును సక్రమముగా నిర్వహించుటకు గాను రు 1,000/-లు (వెయ్యి రూపాయలు) సెక్యూరిటీ డిపాజిటు చెల్లించవలెను. దీనికి వడ్డీ లేదు.
చెక్కులుగాని, డిమాండు డ్రాఫ్టులు గాని అంగీకరింపబడవు.
దీనికి ప్రత్యేకంగా టెండరుఫారం లేదు. టెండరుదారులు తమ టెండరును మామూలు జాబులలో పంపుకొనవచ్చును.
తక్కువ టెండరుగాని మరియే యితర టెండరు గాని అంగీకరింపవలసిన బాధ్యత ఈ కంపెనీవారికి లేదు. మరియు, అవసరమైనచో కంట్రాక్టులో కొంతభాగముమాత్రమే యిచ్చుటకు హక్కుకలిగియున్నాడు.
Park Town, Madras. 11—10—45. | Dy. General Manager, (Grain Shops.)

కుష్ఠు, బొల్లి
వగైరా మేహమర్దులు. పెగ. వవాయి వ్యాధులు. గ్యారంటీ చికిత్స: క్యాదలాగు ఉచితము. జి. వి. రెడ్డి. బ్రోవ్రదిందరు. వి. రెడ్డిఅండ్ కో. (రిజిష్టర్డు) గోపాలపురం. తూర్పుగోదావరి జిల్లా.

నగరంలో సినిమాలు

పన్—"బంగారాణి"
సాగర్—"హుమాయూన్"
క్లాసిక్—"హుమాయూన్"
గెయిటీ—"ఫిక్ష కాళిది"
స్టార్—"పర్వత్ పే అప్నా దేరా"
పారగన్ } —"శ్రీవల్లి"
క్రౌన్ }
ప్రభాత్—"పరాభవ్"
బ్రాడ్వే—"హరిదాస్"
సినిమా సెంట్రల్—"ఆర్యమాల"
సరస్వతి—"మనోస్మణి"

Casino—'Gaslight' (Charles Boyer, Sugrid Bergman)
Minerva—'Casanova Brown'
Gary Cooper, Teresa Wright)
New Elphinstone—'Wonder Man'
New Globe—'Practically Yours' (Clandette Colbert Fred Macmurray)
Roxy—'Jungle Capttive'
Select—'Spy Smasher'
Westend—'A Song to Remember

'శాలివాహన'

పంచగ్రహకూటమేర్పడనున్నదని ఆదిశేషుడు, సన్యాసివేషమున గోదావరీస్నానమునకు బయలుదేరినాడు.
ఈ మహాపుణ్యకాలమున దాంపత్యధర్మము నెరపినచో అశేషభాగ్యశాలియైన సుతు డుదయించగలడని పరదేశియగు అవధాని అను బ్రాహ్మణుడు, సత్వరముగా గృహస్థోన్ముఖుడైనాడు. గోదావరిపొలువ అతనికి దాటశక్యము కానిదైనది.
ఆదిశేషుడా బ్రాహ్మణుని సంకల్పము వృథాకారాదని, ఒక కుమ్మరివాని కుమారితెను ఆతనికి పత్నిగా ఏర్పాటుచేసెను. అపచారికి శాలివాహన డుదయించినాడు.
ఆ కాలమున ఉజ్జయినిని పాలించుచున్న విక్రమాదిత్యుడు, దుర్నిమిత్తముల పొడగని, ఆస్థాన జ్యోతిష్యుని పిలిపించి అడుగగా, గోదావరి తీరమున ఒక కుటీరములో, భవిష్యత్తున ఈదేశమునకు రాజు కాగల బాలకు డుదయించుటయే అందులకు కారణమని ఆతడు వివరించెను. ఆపసిపాపను చంపివేయుమని విక్రమాదిత్యుడు ఛత్రాళుని నియోగించెను.
ఈ సంగతి తెలిసి, ఆదిశేషుడు ఆబాలకుని సుప్రస్థానమున సురక్షితుడుగా నుంచుటకు ఏర్పాటు గావించెను.
ఆ కుర్రవానిని ఆదిశేషుడు చతుష్షష్టి కళాకుశలునిగానూ, రాజ్యాధికార నిర్వహణ యోగ్యునిగనూ ఒనరించెను. వీనికి పైవోడుగా, నందిని అను బాలికను స్వరూప తన కన్న కూతురివలెనే పెంచుచుండెను. ఇరువురూ అన్న చెల్లెలవలె ఆటపాటలతో క్రమముగా వర్ధిల్లుచుండిరి.
ఒకనాడు, నందిని, ఆడుకొనుచుండగా, మహోన్నత పురాధి నాయకుడగు భూముఖుని కుమారితె చంద్రలేఖ ఆవాడను పోవుచూ, ఆబొమ్మను చూసి తనకు ఇయ్యమనగా నందిని నిరాకరించెను. చంద్రలేఖ బలాత్కారముగా తీసికొనిపోవుచుండగా శాలివాహనుడు పరుగునపోయి చంద్రలేఖ మార్గమును నిరోధించెను.
భూముఖుడి సమాచారమును విని, శాలివాహనుని బంధింపుడనెను.
ఈలోగా చంద్రలేఖ. స్వయంవరం వచ్చినది. రాజులందరూ, విక్రమార్కునితోసహా, విచ్చేసిరి. కాని, చంద్రలేఖ చిత్తచోరుడా సదస్సులో లేడు.
ఇంతలో శాలివాహనుడు చెరనుండి తప్పించుకుని, స్వయంవర మంటపమున కరుదెంచినాడు. చంద్రలేఖ తన ప్రియుని కంఠసీమను స్వయంవరదామముతో నలంకరించినది.
ద్వంద్వయుద్ధములో శాలివాహనుడు విక్రమార్కుని పరాజితు నొనరించినా శాలివాహనుని జామాతగా స్వీకరించుటకు భూముఖు డంగీకరించలేదు. ఆతరుణమున, ఆదిశేషుడు, సాక్షాత్కరించి, భూముఖునికి శాలివాహనుని జన్మవృత్తాంతము నెరిగింపగా, కుమారితెనొసగి వివాహమొనర్చి, తన రాజ్యమును పట్టముగట్టినాడు.

ఆంధ్ర గానకళా మండలి దసరా ఉత్సవాలు

మొదటిరోజు కులాసా కాలక్షేపం

ఆంధ్ర గానకళా మండలివారు ఈ 12 వ తేదీ నుంచీ దసరా ఉత్సవాలు జరుపుచున్నారు. మొదటి రోజు ఉత్సవం విజ్ఞోరియా పబ్లికు హాలులో జరిగింది. శ్రీ శంకర్ అనే ఆయన 'కోయదొరవేట' నృత్యాన్ని ప్రశంసనీయంగా చేశాడు. లెలంగి సెంకట్రామయ్య, సంగీతజ్ఞుడు నాయికా నాయకులుగా 'హాస్యసావిత్రి' నాటకం ఆడారు. ఇది మన నాటక ప్రదర్శనాలను వ్యంగ్యంగా విమర్శించే నాటకం. మొత్తము మీద ప్రేక్షకులకు 2 గంటల సేపు కులాసా కాలక్షేపము.

తెలుగు పిల్లల తయారీ విశేషాలు

'తులసీదాస్'

శ్రేయోభిలాషులు లంకా కామేశ్వరరావు, పువ్వుల సూర్యనారాయణ గారలు కలిసి, రఘుపాండవీయ, రాజేశ్వరి ప్రస్తుత తారాగణంతో 'తులసీదాస్' జీవితగాథను ఫిలింగా తీయ సంకల్పించారు. డైరెక్టర్ శ్రీ లంకా సత్యం, కవి శ్రీ బలిజేపల్లి, ఈ ఫిలింను సేలంలోని ఒక స్టుడియోలో తీస్తారు. డిసెంబరు 1 న షూటింగు ప్రారంభిస్తారని తెలుస్తోంది. ఈ ఫిలింతో ఒక కొత్త డైరెక్టర్ తయారవుతున్నాడు.

'గొల్లభామ'

శ్రీ కోటేశ్వరరావుల పిక్చర్స్‌వారి 'గొల్లభామ' సంక్రాంతి పండగకు తెలుగు దేశంలోని ముఖ్య పట్నాలలో ప్రదర్శనమిస్తుందట.

'పెంకిపిల్ల'(?)

సారథీ ఫిలిమ్స్ తరపున ప్రొడ్యూసర్ ప్రకాశరావుగారు తీయబోయే ఫిలిం, వెనుక కిశోరా ఫిలింను తీయ ప్రయత్నించిన 'పెంకిపిల్ల'యే నని వినవచ్చింది. కథా, సంభాషణలూ శ్రీ గోపీచంద్ వ్రాశారట. డైరెక్టర్ శ్రీ ప్రసాద్ త్వరలోనే షూటింగు ప్రారంభించడానికి సన్నాహాలు చేస్తున్నారు. ఈ ఫిలిము కూడా తెలుగు సినిమాలోకంలో ఒక కొత్త డైరెక్టరును ప్రవేశపెడుతుంది. అంతేకాదు. పాటలు మజాగా వ్రాసే ఒక కొత్త కవిని కూడా ప్రవేశపెడుతుందని తెలుస్తోంది.

ఫిల్ముల పొడవు నిర్బంధం ప్రొడ్యూసర్ల పొరపాటు:

ఫిల్ముల పొడవు నిర్బంధం విషయమై కొందరు ప్రొడ్యూసర్లు పొరపాటు అభిప్రాయంతో ఉన్నట్లు కనపడుతోంది.
ఈ నిర్బంధం ఉండడంవల్ల విదేశాల వారు తీస్తున్న ఉత్తరు ఫిల్ముల లాంటి వాటిని తీయడానికి భారతీయులకు అవకాశం లేకుండా పోతోందనీ, చరిత్రాత్మక యశస్సు గడించిన ప్రముఖుల జీవిత గాథలను ఫిల్ములగా తీయడానికి ఈ నిర్బంధం ప్రబల నిరోధంగా ఉంటోందనీ కొందరు ప్రొడ్యూసర్లు వాదిస్తూండడమే. వారు పొరపాటు అభిప్రాయంతో ఉన్నారనడానికి నిదర్శనముగా ఉంది.
ఏమంటే, అటువంటి మహాదాశయాలతో, కళాసేవ చేదామనుకునే వారికి ఈ నిర్బంధం ఎన్నడూ అడ్డురాదు. నిజానికి ప్రభుత్వం, అటువంటి వారు ఎక్కువ పొడవులో ఫిల్ములు తీయడానికి సమ్మతించిన సందర్భాలు ఒకటి రెండు ఉన్నాయి కూడాను.
కనుక, కళానేవా, ప్రజాప్రబోధం, విజ్ఞాన వ్యాప్తి, లక్ష్యంగా వినోదంకూడా కలిగించే ఫిల్ములు తీయదలంచేవారు తాము తీయదలచిన ఫిలిము ఏమిటో, ఆ ఫిలిమును 11 వేల అడుగులలో తీయడానికి యేవిధంగా వీలులేదో ప్రభుత్వానికి తెలియచేస్తే ప్రభుత్వం ఆసందర్భంలో యెక్కువ పొడవుకు సమ్మతిస్తుందని నమ్మవచ్చు.
కాబట్టి ప్రగతి భావాలుగల ప్రొడ్యూసర్లకు ప్రభుత్వ నిర్బంధం అడ్డురాదు. కేవలం ధనసంపాదనోద్దేశంతో ఆకళ్ళపోకళ్ళకథలల్లి, ప్రజల అభిరుచులను ఉన్నత పథంలో పెట్టడానికి గానీ వారి కంతే విజ్ఞాన వినోదాలను కలిగించడానికి గానీ యేమాత్రమూ ఉపయోగపడని ఫిల్ములు తీసేవారికే ఈనిర్బంధం నిరోధంగా ఉంటుంది. అటువంటి వారికి ఇటువంటి నిర్బంధాలూ, నిరోధాలూ అగత్యం కూడాను. వీటివల్ల కొన్నిలక్షల వేల అడుగుల ఫిలిమూ, కొన్నిలక్షల రూపాయలూ వృథాకావడం తప్పుతుంది.
ఏతావతా, ఈపొడవు నిర్బంధం ఉండడం అత్యంత అగత్యం.

మదరాసు రేడియో

అక్టోబరు 15 సోమవారం

(వి. యు. యం. 211 మీ.) ఉ॥ 8-30 సా॥ 6-50 యం. శారదాంబ (వీణ) మ॥ 1-0 మహిళామండలి. మ॥ 2-10; సా॥ 5-30 యం. సూర్యనారాయణమూర్తి. మ॥ 2-30; సా॥ 6-0 కే. గోమతిదేవి. మ॥ 3-0; సా॥ సా॥ 4-30 టి. వి. శ్యామల. రా॥ 8-0 తిరుచినాపల్లిలోవతె. కుంభకోణం రాజమాణిక్యపిళ్లై (ఫిడేలు) రా॥ 9-55 ఏ. ఐ. ఆర్. వాద్యగోష్ఠి.
